స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 98 | బుధవారం, 26 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 98 | WEDNESDAY, AUGUST 26, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

- నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి - ప్రతి ఒక్కరికి పని కల్పించి ఆదుకోవాలి - అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క

2 లో..

## కొండా సురేఖ, చిన్నారెడ్డిలను తప్పించండి?

- ఆ ఇద్దరిపై వేటుకు క్రమశిక్షణ కమిటీ నిర్ణయం • నివేదికలో కఠిన చర్యలకు సిఫార్సులు
- పిసిసి చీఫ్‌కు నివేదిక అందించిన మల్లు రవి • కాంగ్రెస్‌లో క్రమశిక్షణ ముఖ్యమని స్పష్టీకరణ
- పార్టీలైన్ దాటితే చర్యలు ఉండాల్సిందేనని వెల్లడి • కేంద్ర కమిటీ తీసుకునే నిర్ణయాలను బట్టి చర్యలు • మీడియా సమావేశంలో క్రమశిక్షణా కమిటీ ఛైర్మన్ మల్లు రవి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్‌లో రెండు వికెట్లు పడబోతున్నాయి. కాంగ్రెస్ క్రమశిఓణు ఉల్లంఘించిన ఇద్దరు నేతలను ఆయా పదవుల నుంచి తొలగించబోతున్నారు. పిసిసి క్రమశిక్షణా కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు ఉండబోతున్నాయని తెలుస్తోంది. ఈ కక్రమంలో మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ కమిటీ రూపొందించిన నివేదిక పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందింది. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి, వైస్ ఛైర్మన్ శ్యామ్ మోహన్ ఈ నివేదికను మహేశ్‌కుమార్ గౌడ్‌కు అందజేశారు. కొండా సురేఖ, చిన్నారెడ్డిపై చర్యలకు కమిటీ సిఫార్సు చేసినట్లు సమాచారం. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలను సురేఖ ఖండించాల్సిందని కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. మొత్తంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కి క్రమశిక్షణా కమిటీ సమర్పించిన మిగతా 2లో..



## మూసీ ప్రాజెక్ట్ పనుల్లో వేగం పెంచాలి

- భూసేకరణ పనులు వేగవంతం చేయాలి • ల్యాండ్ పూలింగ్, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణపైస్పష్టమైన విధానం రూపొందించాలి • ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలి • ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి సారించాలి
- మూసీ ప్రాజెక్టుపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన

హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 25 (వార్త వేదిక సూర్య):

మూసీ ప్రాజెక్టు ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలోని బోధి పెవెలియన్‌లో మూసీ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష జరిపారు. మూసీ ప్రాజెక్ట్ కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సీఎం తెలిపారు. ల్యాండ్ పూలింగ్‌తో పాటు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణపై స్పష్టమైన విధానం తయారు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. భూసేకరణలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలని చెప్పారు. మూసీ ప్రాజెక్టు రెండో దశకు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.

### తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి సారించాలి

మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయ నిర్మాణం కోసం వెంటనే టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వివిధ ప్రాజెక్టుల కోసం తక్కువ వడ్డీకి రుణాల సమీకరణపై దృష్టి పెట్టాలని జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మిగతా 2లో..

## 30 ఏళ్ల నాటి నిర్ణయం ఫలించింది

**వెలిగొండ పూర్తి చేయడంపై ఎక్స్‌లో చంద్రబాబు**



అమరావతి, (వార్త వేదిక సూర్య):

వెలిగొండ ప్రాజెక్టుతో పశ్చిమ ప్రకాశం ప్రాంత రూపురేఖలు మారనున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. 30 ఏళ్ల క్రితం తాను తీసుకున్న సంకల్పం నెరవేరిందంటూ 'ఎక్స్' వేదికగా ఆయన పోస్ట్ చేశారు. ఎన్నో అవాంతరాలు, సవాళ్లను అధిగమించి భగీరథ ప్రయత్నంతో వెలిగొండ ఫేజ్'1ను పూర్తి చేసి కరవు నేలకు కృష్ణమ్మ జలాలను అందించబోతున్నామని చెప్పారు. 1996 మార్చి 5న వెలిగొండకు శంకుస్థాపన చేసిన తానే.. మడు దశాబ్దాల తర్వాత ఈనెల 31న ప్రాజెక్టును ప్రారంభించబోతున్నట్లు సీఎం తెలిపారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు శంకుస్థాపన నాటి ఫొటోను ఆయన ఫేర్ చేశారు. వెలిగొండ ఫేజ్'1 ద్వారా 1.19 లక్షల ఎకరాలకు, ఫేజ్'2తో 3.283 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు లక్షలాది మందికి తాగునీరు అందించడమే లక్ష్యం అన్నారు. ఈ నెల 31న 10.7 టీఎంసీల నీటిని నల్లమల సాగర్‌కు విడుదల చేయనున్నాం. మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి పశ్చిమ ప్రకాశం ప్రజల ఆకాంక్షను నెరవేర్చాం. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం ప్రాంతాలను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో త్వరలో పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. బెంగళూరు'అమరావతి హైవే, రామాయపట్నం పోర్టుతో వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలు పెరుగుతాయి. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.

## మమ్దానీని ఎందుకు కలవాలనుకున్నారో చెప్పాలి

- సిఎం రేవంత్ యఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి • భారత వ్యతిరేకి అయిన మేయర్ మమ్దానీని కలిసే ఉద్దేశమేంటో చెప్పాలి
- నిబంధనల మేరకే కేంద్ర విదేశాంగశాఖ నిర్ణయాలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ



న్యూఢిల్లీ: అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతోనే తన యఎస్ పర్యటనను కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని కొట్టిపారేశారు. అనుమతులు లేకుండా ఎందుకు విదేశీ పర్యటనకు వెళ్లారంటూ తెలంగాణ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి.. స్థాయికి తగినట్లుగా ఈ పర్యటన లేదని తెలిపారు. ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనపై తాము కొత్తగా నిబంధనలు పెట్టలేదని గుర్తు చేశారు. స్వాతంత్యం నుంచి ఉన్న నిబంధనలే తాము అమలు చేశామని స్పష్టం చేశారు. ఇది సాధారణ పక్రియ.. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. భారత్‌పై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మామ్దానీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారంటూ వార్తలు వచ్చాయని వివరించారు. ప్రధాని మిగతా 2లో..



## మీ పోరాటంతోనే మేమిక్కడ ఉన్నాం

- స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలంతా కష్టపడాలి • ప్రతి ఒక్కరికీ అండగా పార్టీ నిలబడుతుంది • టిడిపికి పార్టీ కార్యకర్తలే నిజమైన బలం
- అభివృద్ధి, ఉపాధి లక్ష్యంగా ఈ ప్రాంతం అభివృద్ధి
- నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో లోకేశ్

అనంతపురం, (వార్త వేదిక సూర్య):

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కృషి చేయాలని కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలమన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు, గౌరవం కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. మంగళవారం రాయదుర్గం నియోజకవర్గం కణెకల్ మండలం నల్లంపల్లిలో మిగతా 2లో..



## స్థానిక ఎన్నికల్లో పట్టుదలగా పనిచేయాలి

- నియోజకవర్గాన్ని వదిలి బయటకు వెళ్లరాదు
- ఎన్నికల్లో గెలుపు వైసిపికి అత్యంత ముఖ్యం
- అధికార దుర్వినియోగం జరగకుండా అడ్డుకోవాలి
- పార్టీ ముఖ్యనేతలతో ఎన్నికలపై జగన్ దిశానిర్దేశం

6 లో..





## సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

నాంపల్లి, ఆగస్టు 25 (వార్తా వేదిక సూర్య):

సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించనున్న కార్యక్రమాలపై చర్చించేందుకు నాంపల్లి బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కోర్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర విమోచన ఉత్సవ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.బూర నర్సయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు, ప్రజలను భాగస్వామ్యం చేసే విధానం, కార్యక్రమాల విజయవంతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ విమోచన పోరాట చరిత్రను ప్రజలకు తెలియజేయడంతో పాటు, నాటి అమరవీరుల త్యాగాలను స్మరించుకునేలా వివిధ కార్యక్రమాలను నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. చారిత్రక ప్రదేశాల సందర్శన, అమరవీరులకు నివాళులు, సభలు, ప్రజా కార్యక్రమాలతో పాటు యువత, విద్యార్థులను తెలంగాణ విమోచన పోరాట చరిత్రతో అనుసంధానం చేసే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మిగతా 2లో..

## ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం

- స్పష్టమైన కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలి
- మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి

2 లో..



వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 98
బుధవారం 26 ఆగస్టు, 2026

## మూసీ ప్రాజెక్ట్ పనుల్లో వేగం పెంచాలి

(మొదటి పేజీ తరువాయి)

మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్లకు దిశానిర్దేశం చేశారు. కొత్వాల్‌గూడ బర్డ్స్ పార్కుకు మరింత ప్రచారం కల్పించాలన్నారు. టీడీఆర్‌పై ప్రతీ వారం సమీక్ష జరగాలని సీఎం స్పష్టం చేశారు. సమీక్షలో ఉన్నతాధికారులు మాణిక్ రాజ్, సర్ఫరాజ్ అహ్మద్, ఆర్వీ కర్ణన్, వినయ్‌కృష్ణా రెడ్డి, సృజన, నారాయణ రెడ్డి, మను చౌదరి, నరసింహ రెడ్డి, గౌతమి, తదితరులు పాల్గొన్నారు.

## ఏడాదిలో దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం

స్పష్టమైన కార్యాచరణతో పనులు వేగవంతం చేయాలి

మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

దేవాదుల ప్రాజెక్టును ఏడాదిలోగా వందశాతం పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నాడు జలసౌధలో దేవాదుల ప్రాజెక్టు పై జరిగిన సవిక్షలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రాజెక్టు పనులను ప్రారంభం నుంచి ముగింపు వరకు సమగ్రంగా సవిక్షించి, ఎక్కడ పనులు నిలిచిపోయాయి, అందుకు కారణాలేంటి.. వాటిని పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలేంటి అనే అంశాలను పాయింట్‌వారీగా గుర్తించాలని అధికారులను ఆదేశించారు. సమస్యను గుర్తించకుండా పనులు పూర్తవుతాయి అంటూ కాలయాపన చేయడం సరికాదని, ప్రతి సమస్యకు స్పష్టమైన పరిష్కారం, బాధ్యత, గడువు నిర్ణయించాలని అధికారులకు సూచించారు. భూసేకరణ, అనుమతులు, నిర్మాణ పనులు, నిధులు, కాంట్రాక్టు ఏజెన్సీలకు సంబంధించిన సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం, అధికారులు, ఇంజినీర్లు, ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రాజెక్టుపై పూర్తి అవగాహన ఉన్న అధికారులతో స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు సమగ్ర సవిక్ష నిర్వహించి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమస్య ఎక్కడ ఉందో ముందుగా గుర్తించాలి.. కారణాన్ని విశ్లేషించాలి.. పరిష్కారాన్ని ఖరారు చేసి అమలు చేయాలి. ఫలితం వచ్చే వరకు నిరంతరం పర్యవేక్షించాలి.

## సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ విమోచన కమిటీ కన్వీనర్ నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మారుతినేని ధర్మారావు, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, పరిగి కంటెస్టెడ్ ఎమ్మెల్యే మారుతి కిరణ్, రాష్ట్ర నాయకులు సంజయ్ ఘనతే, రావు పద్మ, డా. కాళీ ప్రసాద్, రావు అమరేందర్ రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, చాడా శ్రీనివాస్ రెడ్డి, జిడబ్ల్యు ఎం సి. కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొండా సురేఖ, చిన్నారెడ్డిలను తప్పించండి?

(మొదటి పేజీ తరువాయి)

నివేదిక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. బీసీ సంక్షేమ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డిలను వారి పదవుల నుంచి తక్షణమే తప్పించాలని కమిటీ తన నివేదికలో స్పష్టంగా సిఫార్సు చేసినట్లు సమాచారం. వీరిద్దరి వైఖరి, వివాదాస్పద వ్యాఖ్యలు , శైలి వల్ల పార్టీకి మాత్రమే కాకుండా, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజల్లో తీవ్ర చెడ్డపేరు వస్తోందని కమిటీ తన నివేదికలో కుండబద్దలు కొట్టింది. సీనియర్ నాయకులుగా ఉండి పార్టీ రహితమైన, వివాదాస్పద రీతిలో ప్రవర్తించడం వల్ల ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతింటోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పదవుల నుంచి తొలగించాలని సిఫార్సు.. అధిష్టానం నిర్ణయంపై ఉత్కంఠ ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఐక్యతను కాపాడటానికి, ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని క్రమశిక్షణా కమిటీ అభిప్రాయపడింది. అందుకే మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని, అలాగే చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించాలని సిఫార్సు చేస్తూ ఉన్నత స్థాయికి నివేదికను పంపినట్లు తెలుస్తోంది. క్రమశిక్షణా కమిటీ ఇచ్చిన ఈ కీలక నివేదిక కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారగా, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ అధిష్ఠానం ఏ విధమైన కఠిన నిర్ణయం తీసుకుంటారోనన్న ఉత్కంఠ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నెలకొంది. నివేదిక సమర్పించిన అనంతరం గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి విడియాతో మాట్లాడారు. కొండా సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణ ఆధారంగా పీసీసీ అధ్యక్షుడికి నివేదిక ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ గౌరవాన్ని దెబ్బతీసే పనులు ఎవరూ చేయొద్దని.. వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగేలా ఎవరూ మాట్లాడవద్దన్నారు. అన్ని అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇచ్చాం. హద్దులు దాటిన నేతలందరికీ స్పష్టమైన హెచ్చరిక ఇవ్వాల్సిన అవసరం ఉంది. క్రమశిక్షణా చర్యలు కఠినంగా ఉండాలని నివేదిక ఇచ్చాం అన్నారు. అందులో ఏముందో ముందే చెబితే అధిష్ఠానం నుంచి నాకు నోటీసులు వస్తాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎవరూ బయటపెట్టొద్దని ప్రధానంగా నివేదికలో పేర్కొన్నాం. కొండా సురేఖ, చిన్నారెడ్డి వ్యక్తిగతంగా కలవలేదు. గాంధీభవన్‌లో వివరణ లేఖ ఇచ్చి వెళ్లారు. ఈ నివేదికను సీఎం రేవంత్‌కు ఇవ్వలేదు. పార్టీకి సంబంధించిన విషయం కాబట్టి పీసీసీ అధ్యక్షుడికి అందజేశాం. ఈ విషయంలో ఊహాజనిత అంశాలు ప్రచారం చేయొద్దని మల్లు రవి అన్నారు. అయితే కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పీసీసీ అధ్యక్షుడికి సమర్పించిన నివేదికలో క్రమశిక్షణ కమిటీ పలు సిఫార్సులు చేసినట్లు సమాచారం. పార్టీ నియమాలను కొండా సురేఖ ఉల్లంఘించడం ఇది మడోసారి. ఇంకా ఉపేక్షిస్తే పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని, సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని సిఫార్స్ చేసినట్లు తెలుస్తోంది. సీనియర్ నేతగా ఉన్న చిన్నారెడ్డి పార్టీలో సుదీర్ఘకాలం ఎన్నో పదవులు అనుభవించారు. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గానూ పనిచేశారు. ఆయన కూడా పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడారు. క్యాబినెట్ ర్యాంకు పదవిలో ఉన్న చిన్నారెడ్డిని కూడా ఆ పదవి నుంచి తొలగించాలని క్రమశిక్షణ కమిటీ సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. కమిటీ నివేదిక నేపథ్యంలో ఈ ఇద్దరు నేతల పై కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పూర్తి అంశాలతో నివేదికను పొందుపరిచి టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు అందజేశారు. దీనిని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ వినాక్షి నటరాజన్‌కు పంపా రని తెలిపారు. మంగళవారం వీరిపై విడియాలో వచ్చిన కథనాలను చూసి ఓ అంచనాకు వచ్చామని మల్లు ర వి పేర్కొన్నారు. అలాగే గత విషయాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని వివరించారు. ఈ నివేదికను ఏఐసీసీ చీఫ్, పార్టీ జనరల్ సెక్రటరీకి కూడా పంపిస్తారని అన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో నాయకులు, క్యాడర్‌కు ఒక మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కమిటీలో క్రమశిక్షణ ప్రధానమైనదని పేర్కొన్నారు. క్రమశిక్షణపైనే పార్టీ గౌరవం ఆధారపడి ఉంటుందన్నారు. ఆ గౌరవం ఉంటేనే మళ్ళీ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. పార్టీపై నెగెటివ్ అభిప్రాయాన్ని కలిగించకుండా ఉండాలంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. అధిష్ఠానం దీనిపై సవిక్షించి ఏ నిర్ణయం తీసుకున్నా, ఆ వివరాలను విడియా ద్వారా వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో పట్టుదలగా పనిచేయాలి

అమరావతి, ఆగస్టు 25 (వార్త వేదిక సూర్య):

స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగితే ప్రజలు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్పష్టమైన తీర్పు ఇస్తారని అన్నారు. గతంలో స్థానిక ఎన్నికల సందర్భంగా అధికార దుర్వినియోగం, దౌర్జన్యాలు, ప్రలోభాలు చూశామని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆషామాషీగా తీసుకోవద్దని జగన్ సూచించారు. ఇవి కేవలం గెలుపోటములకు సంబంధించిన ఎన్నికలు కాదని, పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన ఎన్నికలని అన్నారు. అధికార పార్టీ నుంచి ఎలాంటి ఒత్తిళ్లు, దౌర్జన్యాలు ఎదురైనా నాయకుడు తమ వెంట ఉన్నాడనే భరోసా కార్యకర్తలకు కల్పించాలని సూచించారు. పార్టీ ముఖ్య నేతలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు జగన్.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, 175 అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, స్టేట్ డిప్యూటీ జనరల్ సెక్రటరీలు హాజరయ్యారు..ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. స్థానిక సంస్థల పదవులకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చేస్తున్న ప్రకటన తమకు అనుకూలంగా మారే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. మున్సిపల్ ఛైర్మన్, ఎంపీపీ, జడ్పీ ఛైర్మన్, మేయర్ వంటి కీలక పదవులకు బలమైన అభ్యర్థులను ఎంపిక చేయాలని పార్టీ నేతలకు సూచించారు. అవసరమైన చోట కార్యకర్తలకు అండగా నిలిచేందుకు కుటుంబ సభ్యులను కూడా పోటీలోకి దింపడానికి వెనుకాడవద్దని అన్నారు. ఏకగ్రీవాలకు అంగీకరిస్తే కఠిన నిర్ణయాలు ఉంటాయని జగన్ హెచ్చరించారు. ఏ నియోజకవర్గంలోనూ పోటీ లేకుం డా ఏకగ్రీవాలు జరిగేందుకు అవకాశం ఇవ్వొద్దని స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికల్లో ఎక్కడైనా ఏకగ్రీవాలు జరిగితే, తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి కో'ఆర్డినేటర్లు పార్టీ అభ్యర్థులుగా ఉండరని తెలిపారు. ఎన్నికల అనంతరం అభ్యర్థులను ఎక్కడెక్కడ నిలబెట్టారు, వారికి ఎమ్మెల్యే అభ్యర్థులు ఎంత బలంగా మద్దతిచ్చారనే అంశాలపై నివేదికలు తీసుకుంటానని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య తక్కువగా ఉండటంతో అభ్యర్థి వ్యక్తిగత బలం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. అభ్యర్థుల ఎంపికలో భావోద్వేగాలు, వ్యక్తిగత ఈగోలకు తావివ్వకుండా అందరినీ కలుపుకొని వెళ్లాలని సూచించారు. ఒక్కో ఓటు కూడా కీలకమని, తొమ్మిది ఓట్లతో గెలిచిన సందర్భాలు, తొమ్మిది ఓట్లతో ఓడిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. 'గెలుపే ముఖ్యం.. గెలుపు కోసం ఈగోలను పక్కన పెట్టాలి' అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేసి, సమర్థుడైన కార్యకర్త చుట్టూ ఏకాభిప్రాయం తీసుకురావాలని జగన్ సూచించా రు. రాబోయే 60 నుంచి 70 రోజులు నాయకులు తమ నియోజకవ ర్గాలను దాటి వెళ్లకుండా స్థానిక ఎన్నికలపైనే పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలని అన్నారు. ఇంటింటి ప్రచారం ద్వారా వైఎస్సార్‌సీపీ పాలన, కూటమి పాలన మధ్య ఉన్న తేడాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పోలీసు అధికారులు తమ పదవులను దుర్వినియోగం చేయ కుండా న్యాయంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించా లని జగన్ కోరారు. కార్యకర్తలను వేధించే లేదా అన్యాయం చేసే అధికారుల వివరాలను నమోదు చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. చట్టవి రుద్ధంగా వ్యవహరించే అధికారులపై భవిష్యత్తులో చట్టప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీ సు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా తటస్థంగా వ్యవహరించాలని కోరారు వైసీపీ అధినేత వైఎస్ జగన్..

# వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

హైదరాబాద్, ఆగస్టు 25 (వార్త వేదిక సూర్య):

రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గ్రావిణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సవిక్షా సమావేశం నిర్వహించారు. ఈ సవిక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీ వోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశా లపై మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. ఉపాధి హావి పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయత పెన్షన్ల మంజూరుపై సవిక్షించారు. ఇప్పటివరకు ఇచ్చిన టా'ర్గెంట్‌లో 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయా లని దిశానిర్దేశర చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కూలీలకు వారి నివాస ప్రాంతానికి సవిపంలోనే ఉపాధి కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో తగినంత పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఔఓఓS హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని మార్గనిర్దేశర చేశారు. కూలీల సవికరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలని నిర్దేశిరచారు. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఉపాధితో పాటు నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. తక్కువ పనితీరు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశిరచి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి పనులతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్దేశిరచారు. ఫార్మ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరగాలని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# క్యూఆర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి వడివడిగా అడుగులు

- 15 నియోజకవర్గాల్లో టెండర్ ప్రక్రియ పూర్తి
- ఈ నెల 27 నుంచి 30 వరకు పారదర్శకంగా లక్కీ డ్రా
- మరో 4 నియోజకవర్గాల్లో దరఖాస్తులకు ఆహ్వానం
- సెప్టెంబర్ 3 వరకు దరఖాస్తుల స్వీకరణ
- రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్,ఆగస్టు25(వార్త వేదిక సూర్య):

హైదరాబాద్ మహా నగరంలోని క్యూర్ పరిధిలో సొంతింటి కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల కలలను నిజం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు ముందుకు వేసిందని పేదవాడికి కూడా నగరంలో సొంత ఇల్లు ఉండాలని, ఆత్మగౌరవంతో జీవించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమాన్ని వేగవంతం చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం సచివాలయంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సవిక్ష సమావేశంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పురోగతి, లబ్దిదారుల ఎంపిక, లక్కీ డ్రా నిర్వహణ, కొత్త నియోజకవర్గాల్లో దరఖాస్తుల స్వీకరణ తదితర అంశాలపై సమగ్రంగా సవిక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల విదుగా శంకుస్థాపన చేసుకున్న ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే టెండర్లు ప్రక్రియను పూర్తిచేశామని వెల్లడించారు. క్యూఆర్ పరిధిలోని తొలి విడతలో ప్రయోగాత్మకంగా 16 నియోజకవర్గాల్లో 807.40 కోట్ల అంచనా వ్యయంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నామని ఇందుకోసం జూన్ 20 నుంచి ఆగస్టు 15 తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించగా మొత్తం 60,720 దరఖాస్తులు అందాయని, వచ్చిన .దరఖాస్తులపై 360 డిగ్రీల క్షేత్రస్థాయి పరిశీలన, సమగ్ర విచారణ అనంతరం 40,900 మందిని అర్హులుగా, 19,820 మందిని అనర్హులుగా గుర్తించామన్నారు. అనర్హతకు గల కారణాలను దరఖాస్తుల వారీగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు మంత్రి గారు తెలిపారు ఈ నెల 27, 28, 29, 30 తేదీల్లో ఆయా ప్రాంతాల్లోని ప్రత్యేక ఫంక్షన్ హాళ్లలో ప్రజలు, అర్హులైన దరఖాస్తుదారుల సమక్షంలోనే పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహిస్తామని ప్రతి కేంద్రానికి ఒక ప్రత్యేక పర్యవేక్షణాధికారిని కూడా నియమించామని తెలిపారు. లక్కీ డ్రా ద్వారా లబ్దిదారుల తుది జాబితా ప్రకటించిన తర్వాత ఎంపిక కాని దరఖాస్తుదారులకు వారు చెల్లించిన రూ. 10,000 ఈఎండీ మొత్తాన్ని వెంటనే వారి ఖాతాల్లోకి తిరిగి జమ చేస్తామని మంత్రి గారు స్పష్టం చేశారు. 27వ తేదీన రాయదుర్గం, కెపిహెచ్‌బి కాలనీ, మైలార్‌దేవరపల్లి, రెడ్ హిల్స్, 28న కౌకూర్,పాటిగెడ్డ,జల్‌పల్లి, కుల్సుంపుర , 29న జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే కోలనీ, బోయన్‌పల్లి, బండ్లగూడ ( ఎలఐజి కాలనీ), నందిముసలిగుడ, 30వ తేదీన గాజుల రామారం, అంబర్ పేటలోని సిటీ పోలీస్ లైన్స్, గడ్డిన్నారం, ఆర్/బి క్వార్టర్స్,పోచారం ( ఎలఐజి కాలనీ)లో లక్కీడ్రా నిర్వహిస్తారని మంత్రి గారు తెలిపారు. క్యూర్ పరిధిలో కొత్తగా మరో నాలుగు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థలాలను ఎంపిక చేశామని తెలిపారు .ఒక్కో నియోజకవర్గంలో 480 ఇళ్ల చొప్పున మొత్తం 1,920 ఇళ్లను నిర్మించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గం లో హయత్‌నగర్ గ్రామంలోని అమంగల్, గోషామహల్ నియోజకవర్గంలోని నాంపల్లి, ముషీరాబాద్ నియోజకవర్గంలోని జమిస్తాన్‌పూర్ (ఆర్టీసీ క్వార్టర్స్), చాంద్రాయణగుట్ట నియోజకవర్గంలోని బండ్లగూడలో (ఫలక్‌నుమా సవిపంలో) ఇళ్లు నిర్మించేందుకు వీలుగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ నాలుగు నియోజకవర్గాల పరిధిలోని అర్హులైన ప్రజలు ఇందిరమ్మ టవర్స్ కోసం సెప్టెంబర్ 3వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి పొంగులేటి తెలిపారు. గతంలో 16 నియోజకవర్గాలకు వర్తింపజేసిన నిబంధనలే ఈ కొత్త దరఖాస్తులకూ వర్తిస్తాయన్నారు. ఇందిరమ్మ టవర్స్ ప్రత్యేకత కేవలం అపార్ట్‌మెంట్‌లో ఒక ఇల్లు ఇవ్వడంలోనే లేదని నగరంలో విలువైన భూమిపై ఒక కుటుంబానికి శాశ్వత ఆస్తి, భద్రమైన భవిష్యత్, ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతిపాదిత ఎ'లాట్ విస్తీర్ణం 525 చదరపు అడుగులు. అన్‌డివైడెడ్ షేర్ విధానంలో సుమారు 20?25 గజాల భూమిని లబ్దిదారుల పేరుతో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నామని అన్నారు.

## మమ్దానీని ఎందుకు కలవాలనుకున్నారో చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

మోదీని టెర్రరిస్ట్ అని న్యూయార్క్ మేయర్ వ్యాఖ్యానించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మామ్దానీ ను ఎందుకు కలుస్తున్నారో.. సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో తన విదేశీ పర్యటనను కూడా కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. మన దేశ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విదే శాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంకు యఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తమ కు అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ వాదించడం వితండవా దమని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన విదేశీ పర్యటనను నిరాకరించిందని చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ బిజినెస్ కోర్సు చదివేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలను కూడా గతంలో రద్దు చేసిందని చెప్పారు. కుల గణన అంశంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని తెలిపారు. హైదరాబాద్ లో 20 శాతం ఇళ్లలో కులగణన జరగలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కుల గణనపై అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

## మీ పోరాటంతోనే మేమిక్కడ ఉండగలిగాం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయనగరం రాజుల మడో రాజధాని రాయదుర్గం. ఈ రాయదుర్గం కోటలో ఎంత పౌరుషం ఉందో.. ఇక్కడి ప్రజల్లోనూ అంతే పౌరుషం ఉంది. ఇక్కడ పట్టు చీరలు, జీన్స్ ఎంత ఫేమసో.. వి ప్రేమ, అభిమానం, స్టైల్ కూడా అంతే ఫేమస్. అవన్నీ ఈరోజు ప్రత్యక్షంగా చూశాను. గత 11 ఎన్నికల్లో టీడీపీ కేవలం 4 సార్లు మాత్రమే గెలిచినా.. గెలిచినా, ఓడినా రాయదుర్గం నియోజకవర్గాన్ని గుండెల్లో పెట్టుకుని అభివృద్ధి చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు. ఓబుళాపురం గనుల పేరుతో అడ్డగోలుగా అక్రమ మైనింగ్ జరుగుతున్నప్పుడు కమిటీ వేసి ప్రజల తరఫున పోరాడింది టీడీపీ. నాడు మనం చేసిన పోరాటానికి ఫలితంగా తాజాగా తీర్పు వచ్చిందన్నారు. 'ప్రజల కోసం పోరాడింది.. ప్రజల తరఫున నిలబడింది తెలుగుదేశం పార్టీనే. వి అందరి కష్టం, శ్రమతో 2024లో కాలవ శ్రీనివాసులును 43 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించుకున్నాం. పట్టుదల, క్రమశిక్షణతో నియోజకవర్గానికి నాయకత్వం వహిస్తున్న కాలవ శ్రీనివాసులు.. ఎప్పుడూ నియోజకవర్గ అభివృద్ధి గురించే మాట్లాడుతుంటారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఎల్ నినో ప్రభావం ఉంది. ప్రజలకు తాగునీరు, పంటలకు సాగునీటి సమస్య రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాయదుర్గం ప్రాంతంపై కూడా ఎల్ నినో ప్రభావం ఉన్నప్పటికీ.. ప్రజలకు నీటి ఇబ్బందులు రాకుండా కాలవ శ్రీనివాసులు నిరంతరం కృషి చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేక పోయినా ప్రజలకు ఇచ్చిన హావిలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అత్యధికంగా పెన్షన్లు అందిస్తున్నాం. దీపం 2.0 కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నాం. తల్లికి వందనం, చేనేతలకు ఉచిత విద్యుత్, చేనేత సేవ, మత్స్యకార సేవ, ఆటోవాలా సేవ వంటి కార్యక్రమాల ద్వారా అన్ని వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ఆర్థిక సహాయం అందిస్తున్నాం'. 'పెన్షన్ల కోసం ఏటా రూ.35 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం డీఎస్సీ ఫైనే చేశారు. వెంటనే దాన్ని కార్యాచరణలోకి తీసుకొచ్చి 16 వేల టీచర్ పోస్టులను భర్తీ చేశాం. ఎన్ని కేసులు వేసి అడ్డుకోవాలని చూసినా నియామకాలు పూర్తి చేశాం. కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేశాం. 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ ప్రకటించాం. పరిశ్రమలను ఆకర్షిస్తూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం'.'నేడు పెట్టుబడుల ఆకర్షణలో ఆంధ్రప్రదేశ్.. దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉంది. ఈ అభివృద్ధికి బ్రాండ్ చంద్రబాబు. గొడ్డలి పార్టీలో గొడ్డలి బ్యాచ్, ఫ్యాక్షనిస్టులు, దొంగలు ఉంటారు కాబట్టే వారి ఆలోచనలు కూడా అలాగే ఉంటాయి. కానీ చంద్రబాబు ఆలోచన ఎప్పుడూ రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమం చుట్టూనే ఉంటుంది. ఆ మార్పును మనమంతా ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నాం' అని నారా లోకేష్ తెలిపారు.అసెంబ్లీలో నియోజకవర్గ అభివృద్ధితో పాటు రాష్ట్రానికి అవసరమైన అంశాలపై కూడా మాకు విలువైన సలహాలు, సూచనలు ఇస్తున్నారు' అని నారా లోకేష్ తెలిపారు. 'ఈ రోజు మేము మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా వేదికపై కూర్చున్నామంటే దానికి ప్రధాన కారణం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే. అహర్నిశలు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలు ఎన్నో కేసులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా 2019 ' 24 మధ్య దాడులు, దౌర్జన్యాలు, వేధింపులు ఎదురైనా ఎత్తిన పసుపు జెండాను దించకుండా పార్టీ కోసం పోరాడారని అన్నారు. గొడ్డలి పార్టీ కుట్రలకు, అక్రమ కేసులకు భయపడకుండా నిలబడిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అసలైన బలం. అందుకే తెలుగుదేశం పార్టీ కార్యకర్తే అధినేత. దేశంలో మరే రాజకీయ పార్టీ కల్పించని విధంగా కార్యకర్తలకు బీమా సౌకర్యం కల్పిస్తున్న పార్టీ టీడీపీ. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటికే రూ.160 కోట్లు ఖర్చు చేశాం. కష్టపడి పనిచేస్తున్న నిజమైన కార్యకర్తలకు గుర్తింపు, గౌరవం కల్పించడమే మా లక్ష్యం' అని నారా లోకేష్ చెప్పారు. యువగళం పాదయాత్రలో కార్యకర్తలను కలిసినప్పుడు.. 'పార్టీ కోసం పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వండి.. మమ్మల్ని గుర్తించండి' అని చాలామంది కోరారు. అందుకే మైటీడీపీ యాప్‌ను తీసుకొచ్చాం. విరు పాల్గొనే ప్రతి పార్టీ కార్యక్రమం, విరు సొంతంగా చేపట్టే ప్రతి కార్యక్రమం పార్టీకి తెలియాలంటే మైటీడీపీ యాప్‌లో ఫీడ్ చేయండి. క్లస్టర్, యనిట్, బూత్ సమావేశాల్లో విరు ఇచ్చే ఫీడ్‌బ్యాక్‌ను మేము చదువుతున్నాం. విరు చెప్పే సమస్యలు, సూచనలు మాకు చేరడం లేదనే అపోహ వద్దు. కొత్త పెన్షన్లు, ఇళ్లు ఇవ్వాలని కార్యకర్తలే ఫీడ్‌బ్యాక్‌లో కోరారు. కొత్త పెన్షన్‌లు ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వానిది. ఇలా విరు ఇచ్చే ఫీడ్‌బ్యాక్ ఆధారంగానే నేను నిర్ణయాలు తీసుకుంటాను. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు కచ్చితంగా గుర్తింపు దక్కుతుంది. విరు మమ్మల్ని వెతుక్కుంటూ రావాల్సిన అవసరం లేదు.. మేమే మిమ్మల్ని వెతుక్కుంటూ వస్తాం అని అన్నారు.



# రంగారెడ్డి



## పెద్దల మార్గదర్శకత్వంలో సంఘ అభివృద్ధికి కృషి చేస్తాం : అధ్యక్షులు - మంద జగన్

సికింద్రాబాద్, ఆగస్టు 25(వార్త వేదిక సూర్య)

సికింద్రాబాద్ పద్మశాలి సంఘం తొలి అధ్యక్షులు కొండబత్తిని శీనన్న ను మంగళవారం సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ పలువరు సంఘ నేతలతో కలిసి ఘనంగా శాలవతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు. అనంతరం సెప్టెంబర్ 06వ తేదిన జరగబోయే అంబర్ నగర్ మారుతి యూత్ అసోసియేషన్ లో నిర్వహించబోయే గణేశ్ ఆగమన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మంద జగన్ మాట్లాడుతూ, పద్మశాలి సంఘం ప్రారంభ దశలో పెద్దలు చేసిన సేవలు, సమాజం కోసం వారు పడిన శ్రమను నేటి తరానికి ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పెద్దలను గౌరవించడం, వారి అనుభవాలను గౌరవించడం ద్వారా సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కొండబత్తిని శీనన్న గారు మాట్లాడుతూ, తనను సన్మానించి గౌరవించిన సికింద్రాబాద్ పద్మశాలి సంఘం ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లేష్, మంద ఈశ్వర్, వైట్ల వెంకటాద్రి, మంద మురళి, భోగ సంజీవ్, కుమార్, చిరుపల్లి శ్రీకాంత్, ఆమంచ రామకృష్ణ, ఒగ్గు శ్రీధర్, గబ్బెట రాజు, కర్నాటి ఆనంద్, చింతకింది సాయి కిరణ్, వైట్ల లక్ష్మణ్, తౌటం సతీష్, తిరుమల రవి, ఆమంచ మార్కండేయ, భక్తుల లవకుమార్, ఆమంచ వెంకటేష్, సామల రాజు, వైట్ల రాము, కరుణాకర్, తిరుమల సంతోష్, ఆమంచి రమణ, ఖ్యాతం రవి తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

హుస్నాబాద్: ఆగస్టు 25(వార్త వేదిక సూర్య)



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అక్కన్నపేట సేవాలాల్ మహారాజ్ తండా గ్రామంలో శ్రీశ్రీ సేవగిరి పుణ్యక్షేత్రం పీఠం నూతన ఆలయంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ సీతారాం నాయక్, సేవాలాల్ సేన వ్యవస్థాపకులు సంజీవ్ నాయక్, భాస్కర్ నాయక్, బు నాయక్, కిషన్ మహారాజ్, విట్టల్ మహారాజ్, తిరుపతి నాయక్, భాస్కర్ నాయక్, హరిలాల్ నాయక్, శివగిరి పుణ్యక్షేత్రం పీఠాధిపతి ఎస్పీ నాయక్ మహారాజ్, బంజారా కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరి సోదరీమణులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు

### ఎంపిపిఎస్ ఆర్కేపురం ఎస్జీటి - సయ్యద్ రూహి

సికింద్రాబాద్, ఆగస్టు 25(వార్త వేదిక సూర్య)



రాష్ట్ర ముస్లిం సోదరి సోదరీమణులకు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) రాష్ట్ర మహిళ సంయుక్త కార్యదర్శి, ఎంపిపిఎస్ ఆర్కేపురం ఎస్జీటి సయ్యద్ రూహి మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రవక్త మహమ్మద్ జీవితంలో నిజాయితీ, దయ, క్షమ, ప్రేమ, సహనం.. ఇతరులకు సహాయం చేయడం వంటి విలువలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. అందుకే మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఆయన జీవితాన్ని, ఆయన చెప్పిన మంచి మాటలను గుర్తు చేసుకుంటారు. ముఖ్యంగా అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం, పేదలకు ఆహారం అందించడం, ఇతరులతో మంచిగా ఉండటం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా ఆ యొక్క అల్లాహ్ ఆశీస్సులు ఎల్లప్పుడూ రాష్ట్ర ప్రజలందరికి ఉండాలని ఆకాక్షించారు.

## ముస్లిం సోదరి సోదరీమణులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు : బిఆర్ఎస్ నాయకులు - మంద జగన్

సికింద్రాబాద్, ఆగస్టు 25(వార్త వేదిక సూర్య)



రాష్ట్ర ముస్లిం సోదరి సోదరీమణులకు బౌద్ధనగర్ డివిజన్ మాజీ వార్డు మెంబర్, బిఆర్ఎస్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త బోధనలు సమస్త మానవాళికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పరస్పరం ప్రేమ, గౌరవం, సోదరభావంతో మెలగాలని, పేదలు మరియు నిరుపేదలకు అండగా నిలవాలని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజలందరూ సుఖశాంతులతో, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. మత సామరస్యం, శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని ప్రార్థించారు.

# వికలాంగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యత



వికలాంగుల సాధికారత కార్యక్రమంలో పాల్గొన్న పట్వారీ శశిధర్

కూకట్ పల్లి, ఆగస్టు 25 (వార్త వేదిక సూర్య) :

వికలాంగులను సమాజంలో ఒకరిగా చూస్తూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ లో వికలాంగుల కోసం, సామాజిక న్యాయం కోసం సమగ్ర సమాజాల నిర్మాణం -- వికలాంగుల సాధికారత (2026--2030) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల సంక్షేమం, వారి హక్కులు, ఆత్మవిశ్వాసం, సమాజంలో సమాన అవకాశాల కల్పనపై అవగాహన కల్పించారు. ఈ సేవా కార్యక్రమంలో "ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ ముఖ్యఅతిధిగా పాల్గొని కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ వికలాంగుల సాధికారత కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు ఎంతో సంతోషంగా ఉందని, వికలాంగులు సమాజంలో ఎవరికీ తక్కువ కాదు. వారికి సమాన అవకాశాలు, గౌరవం, విద్య, ఉపాధి, అవసరమైన సహాయ సహకారాలు అందించడం మనందరి బాధ్యత, వికలాంగులకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. వికలాంగులకు అండగా నిలిచి, వారిని సమాజంలో సమాన భాగస్వాములుగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేయటానికి తన వంతు సహాయం కుడా చేస్తా అని ఆయన అన్నారు. ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సేవ సంస్థ సభ్యులు, నాయకులు నాగ భూషణ్, శ్రీనివాస్, మహేష్, రఫీక్, సుధాకర్, రవీందర్, అరుణ్, బాబ్జి, ప్రవీణ్, వాలంటీర్స్, వికలాంగుల, కాలనీవాసులు, మహిళలు, యువకులు మరియు టీం పట్వారీ తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి నియంత్రణకు సమన్వయంతో పని చేయాలి

### - జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.లలితాదేవి

సంగారెడ్డి, వార్త వేదిక సూర్య ఆగస్టు 25:



క్షయవ్యాధి నియంత్రణలో భాగంగా ప్రతి సిబ్బంది సమన్వయంతో పని చేసి, వ్యాధి లక్షణాలు ఉన్న వారిని ప్రారంభ దశలోనే గుర్తించి, సకాలంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె.లలితాదేవి సూచించారు. మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం (మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్లు), ఇద్దరు (డేటా ఎంట్రీ ఆపరేటర్లు)కు టి బి నియంత్రణ చర్యలు, వ్యాధి గుర్తింపు, చికిత్స, రిపోర్టింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. లలితా దేవి మాట్లాడుతూ.. టిబి లక్షణాలను గుర్తించిన వెంటనే అనుమానితులను పరీక్షలకు పంపించాలని సూచించారు. చికిత్స పొందుతున్న రోగుల వివరాలను సక్రమంగా నమోదు చేయడంతో పాటు నిక్షే పోర్టల్‌లో కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. కేసుల రిపోర్టింగ్‌ను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.టి బి నిర్మూలన లక్ష్యాన్ని సాధించేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు సమన్వయంతో పనిచేయాలని, ఒక్క కేసు కూడా నిర్లక్ష్యానికి గురికాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని డా.లలితాదేవి పేర్కొన్నారు.

## కందుకూరులో నకిలీ భూ పత్రాల కేసు: నలుగురు అరెస్ట్

### 31 ఎకరాల భూమికి నకిలీ జిపిఏ సృష్టించి మోసం

మహేశ్వర ఆగస్టు 25 వార్త విదిక సూర్య









నకిలీ పత్రాలు సృష్టించి భూ యజమానులను మోసం చేసిన కేసులో కందుకూరు పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. కందుకూరు రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 151, 152, 153, 165 ఓ 166 లలో ఉన్న సుమారు 31 ఎకరాల 36 గుంటల భూమికి సంబంధించి భూ యజమానుల అనుమతి లేకుండా, వారి సంతకాలను ఫోర్జరీ చేసి "డెవలప్మెంట్ అగ్రిమెంట్ కం – ఎల్ ర్ ర్ఈ ఓ ఎస్ సిఏ బిల్ ఈ జనరల్ పవర్ అఫ్ అత్తర్నీ " పేరుతో నకిలీ పత్రాన్ని తయారు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. భూ యజమానులు అంగీకరించక పోయినా, వారు భూమి అభివృద్ధికి అంగీకరించినట్లు చూపించి, లేఅవుట్ వేసి అక్రమ లాభం పొందేందుకు నిందితులు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో 24.08.2026న కందుకూరు పోలీసులు దర్యాప్తు చేపట్టి నలుగురిని అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో: A1 – పోలిశెట్టి మల్లికార్జున, A2 – మర్రిపల్లి శ్రీనివాస్, A3 – వాడల రాజేంద్రనాథ్, A4 – ఆదిక మంజునాథ్ రెడ్డి ఉన్నారు. వారి నుండి నేరానికి సంబంధించిన 18 పేజీల ఒరిజినల్ డెవలప్మెంట్ అగ్రిమెంట్ కం – జిపిఏ పత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని, కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు.

# విద్యార్థులకు బ్యాగుల పంపిణి

### పేద విద్యార్థులకు అండగా నిలవాలి : మండల విద్యాధికారి రవిందర్ రాజు

కూకట్ పల్లి, ఆగస్టు 25 (వార్త వేదిక సూర్య) :



యూత్ ఫర్ సేవా, ఓ సాఫ్ట్వేర్ సంస్థ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం పాఠశాల ఆవరణలో కూకట్ పల్లి మండల విద్యాధికారి రవీందర్ రాజు ఆధ్వర్యంలో సుమారు 400 విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ రవీందర్ రాజా మాట్లాడుతూ పేద మధ్యతరగతి చెందిన విద్యార్థులు చదువుకుంటున్న పాఠశాల విద్యార్థులకు చేయితనందించడం అభినందనీయమన్నారు. యూత్ సామాజిక సేవా కార్యక్రమంలో ముందుండి పేద విద్యార్థులకు అండగా నిలవాలని ఆయన కోరారు. స్వచ్ఛంద సంస్థల అందించే సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను ఉత్తమంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా ప్రతినిధులు, సాఫ్ట్ ప్రతినిధులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహేశ్వరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీసీపీ నారాయణరెడ్డి



మహేశ్వరం, ఆగస్టు 25:వార్త వేదిక సూర్య

మహేశ్వరం ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ డీసీపీ కె. నారాయణరెడ్డి, ఏసీపీ జానకిరెడ్డితో కలిసి మంగళవారం మహేశ్వరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం పాత భవన రెనోవేషన్ పనులను పరిశీలించారు. స్టేషన్‌లోని పలు రికార్డులను డీసీపీ క్షుణ్ణంగా పరిశీలించి, కేసుల దర్యాప్తు, పరిష్కారంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలో నమోదయ్యే కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. తమ దృష్టికి వచ్చిన కేసులను త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని స్థానిక ఎస్‌హెచ్ఓ, ఎస్ఐలు, స్టేషన్ సిబ్బందిని ఆదేశించారు.మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో తరచుగా చోటుచేసుకునే ప్రమాదాలు, నమోదయ్యే కేసులపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి, వాటి నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డీసీపీ సూచించారు. ప్రజలకు పోలీసులపై నమ్మకం పెరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు ప్రసాద్, రాఘవేందర్, ధనుంజయ్‌తో పాటు కానిస్టేబుళ్లు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహేశ్వరంలో శాంతియుతంగా మిలాద్-ఉన్-నబీ ర్యాలీకి ఏర్పాట్లు



శాంతిభద్రతలకు సహకరించాలని డీసీపీ నారాయణరెడ్డి పిలుపు

మహేశ్వరం, ఆగస్టు 25వార్త వేదిక సూర్య

మిలాద్-ఉన్-నబీ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆగస్టు 26న మహేశ్వరంలో నిర్వహించ ఉన్న భారీ ర్యాలీ నేపథ్యంలో మహే ఓశ్వరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.

ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఫ్యూచర్ సిటీ డీసీపీ కె. నారాయణరెడ్డి, ఏసీ పీ జానకిరెడ్డి, మహేశ్వరం ఎస్హెచ్ఓ రాఘవేందర్ రెడ్డి, హాజరయ్యారు. ముస్లిం మత పెద్దలు, మైనార్టీ నాయకులు, మసీదు కమిటీ ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రవక్త బోధనలు ఆచరించాలి:

ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ, ప్రవక్త మహమ్మద్ బోధించిన శాంతి, కరుణ, దయ, సోదరభావం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు. కులమతాలకు అతీతంగా ప్రపంచ శాంతి, మానవాళి సంక్షేమం కోసం ప్రవక్త ఇచ్చిన సందేశాన్ని పాటించాలని సూచించారు. ర్యాలీలో పాల్గొనే యువత క్రమశిక్షణతో వ్యవహరించాలని, ఇతర మతాల ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రశాంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

పోలీసులకు సహకరించాలి – డీసీపీ నారాయణరెడ్డి:

డీసీపీ కె. నారాయణరెడ్డి మాట్లాడుతూ, పోలీసు శాఖ సూచనలు, నిబంధనలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ర్యాలీని విజయవంతం చేయాలని సూచించారు. ఏసీపీ జానకిరెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించిందని, చట్టం దృష్టిలో అందరూ సమానమేనన్నారు. హిందూ, ముస్లిం అనే భేదాలు లేకుండా అందరం భారతీయులమనే భావనతో ముందుకు సాగాలని, రాజ్యాంగంలో సెక్యులర్ భావన ఉన్నంతకాలం ఎవరు తక్కువ, ఎవరు ఎక్కువ అనే భావనకు తావులేదని అన్నారు. మహేశ్వరం ఎస్హెచ్ఓ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, మిలాద్-ఉన్-నబీ ర్యాలీకి అనుమతి ఇచ్చామని, పోలీసులు సూచించిన జాగ్రత్తలు, మార్గాలను పాటిస్తూ కార్యక్రమాన్ని శాంతియుతంగా నిర్వహించాలని కోరారు.

# ఘనంగా 'నషా ముక్త్ భారత్' పై వార్తా మీడియా వర్క్ షాప్

### మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో మీడియా పాత్ర కీలకం: మహేశ్వరం జోన్ డీసీపీ నారాయణ రెడ్డి

### రంగారెడ్డి జిల్లాలో 8 వేల కిలోల గంజాయి సీజ్: ఈగల్ ఫోర్స్ ఎస్పీ గిరిధర్ వెల్లడి

మహేశ్వరం, ఆగస్టు 25 వార్త వేదిక సూర్య

మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టి, యువత భవిష్యత్తును కాపాడాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'నషా ముక్త్ భారత్ అభియాన్ ()' పై పత్రికా సమాచార కార్యాలయం పి ఐ బి హైదరాబాద్ ఆధ్వర్యంలో మహేశ్వరంలో సోమవారం 'వార్త' మీడియా వర్క్ షాప్ ఘనంగా నిర్వహించారు.

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం వేదికగా జరిగిన ఈ వర్క్ షాప్ కు మహేశ్వరం జోన్ డీసీపీ శ్రీ కె. నారాయణ రెడ్డి (ఐపీఎస్) ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఈగల్ ఫోర్స్ సూపరింటెండెంట్ శ్రీ రావుల గిరిధర్ (ఐపీఎస్), పీఐబీ హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, మహేశ్వరం ఎంపీడీవో ఎన్. శారదమ్మ పాల్గొన్నారు.

డ్రగ్స్ నియంత్రణకు ప్రజా భాగస్వామ్యం తప్పనిసరి – డీసీపీ నారాయణ రెడ్డి:

ఈ సందర్భంగా డీసీపీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. డ్రగ్స్ అనేది కేవలం శాంతి భద్రతల సమస్య మాత్రమే కాదని, ఇది యువత ఆరోగ్యం, నైపుణ్యం, దేశ భవిష్యత్తుకు సంబంధించిన అత్యంత కీలకమైన అంశమన్నారు. కేవలం చట్టపరమైన ఆంక్షలతోనే ఈ భూతాన్ని అరికట్టలేమని, ప్రజలందరి భాగస్వామ్యంతోనే సమర్థవంతంగా కట్టడి చేయగలమని స్పష్టం చేశారు.

మాదకద్రవ్యాల సరఫరాను అరికట్టేందుకు ఎస్ఐబీ, ఆక్టోపస్, సీఐఎస్ఎల్, ఈగల్ ఫోర్స్ వంటి ప్రత్యేక బలగాలతో పాటు స్థానిక పోలీసు యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందన్నారు. నివారణ చర్యలు ఇంటి నుండే, పాఠశాల నుండే మొదలవ్వాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండి సమాచారాన్ని పంచుకోవడం ద్వారా డ్రగ్స్ ముప్పును అడ్డుకోవచ్చని సూచించారు.

'నషా ముక్త్ భారత్ అభియాన్' నేడు దేశవ్యాప్త ప్రజా ఉద్యమంగా మారిందని, మాదకద్రవ్య రహిత భారత్ నిర్మాణంలో మీడియా ధ్రువీకృత సమాచారాన్ని అందించి, దుష్ప్రభావాలను వివరించి, యువతను జాగృతం చేయాలని, కౌన్సెలింగ్, పునరావాస కేంద్రాలపై అవగాహన కల్పించాలని మీడియా ప్రతినిధులకు పిలుపునిచ్చారు.

8 వేల కిలోల గంజాయి సీజ్ – ఈగల్ ఫోర్స్ ఎస్పీ గిరిధర్:

ఈగల్ ఫోర్స్ ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత, కుటుంబ సమస్యను దాటి తీవ్రమైన సామాజిక, జాతీయ భద్రతా సవాలుగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటి వరకు తెలంగాణలో దాదాపు 8 వేల కిలోల గంజాయిని ఈగల్ ఫోర్స్ స్వాధీనం చేసుకుందని వెల్లడించారు.

22 రకాల శిక్షణా కార్యక్రమాల ద్వారా 30 వేల మందికి పైగా పోలీసు సిబ్బందికి, ఇతర శాఖల అధికారులకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. మీడియా రిపోర్టింగ్ లో బాధ్యత, సున్నితత్వం చాలా అవసరమని, ముఖ్యంగా మైనర్ల వివరాలను గోప్యంగా ఉంచాలని, బాధితుల వ్యక్తిగత వివరాలను బహిర్గతం చేయవద్దని సూచించారు.

బాధ్యతాయుత రిపోర్టింగ్ తో జర్నలిస్టులను సన్నద్ధం చేయడమే లక్ష్యం – పీఐబీ జాయింట్ డైరెక్టర్:

పీఐబీ హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ మాట్లాడుతూ, కచ్చితమైన సమాచారం, బాధ్యతాయుత రిపోర్టింగ్ విధానాలతో జర్నలిస్టులను సన్నద్ధం చేయడమే 'వార్త' వర్క్ షాప్ లక్ష్యమని అన్నారు. దీని ద్వారా జర్నలిస్టులు నషా ముక్త్ భారత్ అభియాన్ కు అర్థవంతంగా దోహదపడతారని పేర్కొన్నారు.

అనంతరం జర్నలిస్టులు పలు సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి పీఐబీ మీడియా అధికారి శ్రీమతి వర్గంటి గాయత్రి సమన్వయకర్తగా వ్యవహరించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, పరిసర ప్రాంతాలకు చెందిన దాదాపు 60 మంది మీడియా ప్రతినిధులు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 98
బుధవారం
26 ఆగస్టు 2026

# వనమహోత్సవం కింద నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి



జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 25 (వార్తా వేదిక సూర్య )

వనమహోత్సవం కింద నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. వనమహోత్సవంలో భాగంగా మంగళవారం నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, గుండ్లపల్లి గ్రామంలో రహదారి కిరు వైపులా 800 మొక్కలు నాటగా, ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వనమహోత్సవం కింద జిల్లాలో ఈ సంవత్సరం 57 లక్షల 70000 మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, ఇప్పటివరకు దాదాపు 60 శాతం మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేశామని,తక్కిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంగళవారం వనమహోత్సవం కింద రాష్ట్రవ్యాప్తంగా సామూహికంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ,ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామపంచాయతీలలో మొక్కలు నాటడం జరుగుతున్నదని, అన్ని ప్రభుత్వ సంస్థలు,ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, స్థలం ఉన్న ప్రతి చోట మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో అక్కడక్కడ తుంపర వర్షాలు కురుస్తున్నందున దీన్ని సద్వినియోగం చేసుకొని మొక్కలు నాటాలని, జిల్లాకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని సాధించాలని చెప్పారు. నాటిన ప్రతి మొక్కకు నిరంతరం నీరందించాలని, ఇందుకు గ్రామపంచాయతీ ట్రాక్టర్లను వినియోగించుకోవాలని,అవసరమైతే విబిజీరామ్ జీ కింద వాచర్ ను ఏర్పాటు చేసుకోవాలని, మొక్కలకు నీరు అందించేందుకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను వినియోగించుకోవాలని చెప్పారు. గ్రామ సర్పంచ్ వి. రమేష్, డి ఎఫ్ ఓ రాజశేఖర్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి , జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్,ఫారెస్ట్ రేంజ్ అధికారి రవీందర్, ఉపసర్పంచ్ జే .కే .సతీష్,మాజీ జెడ్పిటిసిలు, గుమ్మల మోహన్ రెడ్డి ,వంగురు లక్ష్మయ్య, కోదండపూర్ సర్పంచ్ రాణి వెంకన్న, ఎంపీడీవో యాకూబ్, తదితరులు ఉన్నారు.



# నల్లగొండ



## ఆకన్‌పల్లిలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

మహేశ్వరం, ఆగస్టు 25: వార్త వేదిక సూర్య

మహేశ్వరం మండల పరిధిలోని ఆకన్‌పల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీల ఇన్‌చార్జ్ కృష్ణ, మండల మాజీ అధ్యక్షుడు ఎర్ర గణేష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఎమ్మార్పీఎస్ ఆకన్‌పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడిగా బోల్లెపాక ప్రభాకర్, అధికార ప్రతినిధిగా బోల్లెపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ముక్కెర ప్రవీణ్, ముక్కెర తరుణ్, బోల్లెపాక మైపాల్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా సంగెం రాకేష్, కార్యదర్శులుగా బోల్లెపాక నవీన్, సంగెం శివనంద్, సహాయ కార్యదర్శులుగా బోల్లెపాక సందీప్, బోల్లెపాక యాదయ్య, బోల్లెపాక జంగయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఇంఛార్జ్ కృష్ణ మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, మాదిగల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జాతి ఎదుగుదలకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల మాజీ అధ్యక్షుడు ఎర్ర గణేష్, బోల్లెపాక నరేష్, బోల్లెపాక వినోద్,శేఖర్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

### ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 25 (వార్తా వేదిక సూర్య )

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ పట్టణం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. సకాలంలో వర్షాలు కురవకపోవడం, జల విద్యుత్ ఉత్పత్తి తగ్గడం వంటి పరిణామాలు పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంపై సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారని, అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారని అన్నారు. అదే సమయంలో తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన 8 మంది బీజేపీ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రం వద్ద ఎందుకు మాట్లాడటం లేదని ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులలో కనీస విద్య సామర్థ్యాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి





జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 25 (వార్తా వేదిక సూర్య )

విద్యార్థులలో కనీస విద్య సామర్థ్యాలు పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం అయన నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, కంచనపల్లి మండల ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థికి చదవడం ,రాయడంతో పాటు, తెలుగు ,ఇంగ్లీష్ లలో పదాలకు అర్థాలు తెలిసే విధంగా నేర్పించాలని, ప్రాథమిక స్థాయిలో కనీస విద్యా సామర్థ్యాలు పెంపొందినప్పుడే పై తరగతులకు వెళ్లిన సందర్భంలో విషయం సులభంగా అర్థమవుతుందని, ఈ విషయంపై ఉపాధ్యాయులు ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. అలాగే కొత్త పదాలకు అర్థాలతో పాటు, చదవడం, రాయడం ప్రాక్టీస్ చేయించాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ..యూనిఫామ్స్ గురించి అడిగారు. అందరికీ యూనిఫామ్ అందించడం జరుగుతుందని, యూనిఫాం వచ్చినవారు సరైన విధంగా ఉన్నది సరిచూసుకోవాలని, అవసరమైతే పాఠశాలలోనే ఆల్టరేషన్ చేయించేందుకు టైలర్లను పాఠశాలకు పిలిపించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల పరిసరాలను, తరగతి గదులను పరిశీలించారు. స్థానిక సర్పంచ్ మహేశ్వరి తో మాట్లాడుతూ విద్యార్థుల విద్యా సామర్థ్యాల పెంపుదలకు స తరచు పాఠశాలను సందర్శించి వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు.

## హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి

### - మహేశ్వరంలో యూత్ కాంగ్రెస్ ధర్నా

### అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

మహేశ్వరం, ఆగస్టు 25 వార్త వేదిక సూర్య :



కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ మహేశ్వరంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం నాయకులు రోడ్డుపై బైఠాయించి కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను దహనం చేసి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ ను తీవ్రంగా ఖండించారు. విద్యార్థుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ హోంమంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ సంవత్సరం పత్తి కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి



జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 25 (వార్తా వేదిక సూర్య )

ఈ సంవత్సరం పత్తి కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం తన చాంబర్లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో 2026- 27 సంవత్సరం పత్తి మద్దతు ధర, సేకరణ పై ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సంవత్సరం ప్రభుత్వం పత్తి మద్దతు ధరను క్వింటాలుకు 8100/- నుండి 8867/- రూపాయలకు పెంచిందని, గత సంవత్సరంతో పోలిస్తే ఇది 557/- రూపాయలు అధికమని కలెక్టర్ తెలిపారు. ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావం వల్ల జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం 6% పెరిగిందని, రెండు లక్షల 40 వేల హెక్టార్లలో రైతులు పత్తి పండిస్తున్నారని, సుమారు 14 లక్షల క్వింటాళ్ల పత్తి మార్కెట్ కి వచ్చే అవకాశం ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పత్తి కొనుగోలుకు గాను జిల్లాలో 31 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, అక్టోబర్ లో పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యే అవకాశం ఉందని కలెక్టర్ వెల్లడించారు. పత్తి సేకరణలో గత సంవత్సరం ఏర్పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, పత్తికి మద్దతు ధర పొందేందుకు వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా రైతులకు విస్తృత ప్రచారం కల్పించాలని, ముందుగా క్రాప్ బుకింగ్ సమయంలోనే జాగ్రత్తలు తీసుకోవాలని, పత్తి పంట క్రాప్ బుకింగ్ ముందుగా పూర్తి చేయాలని, పత్తిని పండించిన రైతు పత్తిని అమ్ముకునేందుకు స్లాట్ ఎలా బుక్ చేసుకోవాలో ముందు నుండే అవగాహన కల్పించాలని, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ను ఆదేశించారు. ప్రభుత్వం పత్తికి ప్రకటించిన మద్దతు ధర 8867/-రూపాయలు పొందేందుకు వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ అధికారులు, ఇతర అధికారులు పెద్ద ఎత్తున రైతులకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా తేమశాతం 8 నుండి 12 మధ్యలో ఉండాలని, అలాగే ఎలాంటి దుమ్ము లేకుండా కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని, కపస్ కిసాన్ యాప్ ద్వారా మాత్రమే పత్తి కొనుగోలుకు అవకాశం ఉందని, 8 రోజుల ముందు స్లాట్ బుక్ చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని, అయితే ప్రైవేటు జిన్నింగ్ మిల్లులు ద్వారా పత్తి కొనుగోలు చేస్తే మద్దతు ధరను మించి కొనుగోలు చేసే విధంగా చూడాలని కలెక్టర్ కోరారు. పత్తి కొనుగోలులో రైతులను ఎట్టి పరిస్థితులలో వ్యాపారులు మోసం చేయకూడదని, నాణ్యత ప్రమాణాలు ఉన్నప్పటికీ లేనట్లుగా చూపించి ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పత్తి కొనుగోళ్ల సమయంలో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బందిని కూడా నియమిస్తామని, సిసిఐ తో పాటు, మార్కెటింగ్ ఇతర అధికారులు పత్తి రైతుల పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ కోరారు. గత సంవత్సరం జిల్లాలోని జిన్నింగ్ మిల్లులకు కాకుండా వరంగల్, జనగాం జిన్నింగ్ మిల్లులకు ఎక్కువగా పత్తిని కేటాయించడం వల్ల జిల్లా రైతులు ట్రాన్స్పోర్ట్ చార్జీలు ఎక్కువగా భరించాల్సి వచ్చిందని, జినింగ్ మిల్లుల అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఈ సంవత్సరం ముందుగా జిల్లాలో ఉన్న జిన్నింగ్ మిల్లులకు పత్తిని కేటాయించిన తర్వాతే ఇతర జిల్లాల కేటాయించేలా ప్రభుత్వానికి ప్రతిపాదించాలని సమావేశం తీర్మానించింది. దేవరకొండ, నకిరేకల్, మునుగోడు తదితర ప్రాంతాల నుండి పత్తి ఎక్కువగా వస్తున్నందున ప్రత్తి కొనుగోళ్ల సమయంలో ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ,త్వరగా ప్రత్తిని కొనుగోలు చేసే విధంగా అవసరమైన సహకారం అందించాలని అడిషనల్ ఎస్పీ రమేష్ తో కలెక్టర్ కోరారు. మిల్లుల వద్ద ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్వరగా కొనుగోలు చేసే విధంగా పత్తి నాణ్యత ప్రమాణాలపై పతి రైతులకు అవగాహన కల్పించాలని, అలాగే పత్తి అమ్మిన రైతులకు సకాలంలో చెల్లింపులు చేసేలా ఎఫ్ సి ఐ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పత్తి బేళ్ళ తేమశాతం ఎలా తెలుసుకోవాలో రైతులకు అవగాహన కల్పించాలని, ప్రతి జిన్నింగ్ మిల్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, పత్తి నాణ్యత ప్రమాణాలు, స్లాట్ బుకింగ్ ,తదితర అంశాలపై స్థానిక మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు.

రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,సి సి ఐ అసిస్టెంట్ మేనేజర్ దిలీప్ అగర్వాల్, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, పత్తి కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు, పత్తి మార్కెట్ సెక్రటరీలు, సంబంధిత శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జనరల్ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, పత్తి మిల్లుల ఓనర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## ప్రాజక్టుల భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేస్తాం

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 25 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ జిల్లాలో ప్రాజక్టుల భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి నిర్దేశించిన సమయంలో ప్రాజెక్టుల పూర్తికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. జిల్లాలోని ప్రాజక్టుల భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం 371 కోట్ల రూపాయల విడుదల చేయగా, ఇప్పటివరకు భూమి సేకరించిన రైతులకు 181 కోట్ల 43 లక్షల రూపాయలను పంపిణీ చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కలెక్టర్ వివరించారు .

మంగళవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి హైదరాబాద్ నుండి ప్రాజెక్టుల భూసేకరణ,ఆర్ అండ్ ఆర్, అటవీ భూముల పై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్లు, ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాలోని ప్రాజక్టుల భూసేకరణ, ఆర్ అండ్ ఆర్, ఇతర సమస్యలపై సమీక్ష సందర్భంగా నల్గొండ జిల్లాకు సంబంధించిన భూసేకరణ ,ఆర్ అండ్ ఆర్ వివరాలను జిల్లా కలెక్టర్ మంత్రికి తెలియజేస్తూ జిల్లాలోని పెండ్లిపాకల, చింతపల్లి, నెల్లికల్ కిష్టరాంపల్లి , దున్నపోతుల గండి, ఉదయ సముద్రం, తదితర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ చెల్లింపులకు ప్రభుత్వం నుండి 371. 82కోట్ల రూపాయలు వచ్చాయని, ఇందులో భూములు కోల్పోయిన రైతులకు 181.43 కోట్ల రూపాయలను చెల్లించామని తెలిపారు. ప్రాజక్టుల భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలపై ప్రతిరోజు సమీక్షించడమే కాకుండా, వారాంతపు సమీక్షలను నిర్వహిస్తున్నామని, ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా ప్రాజెక్టుల కింద పోస్ట్ అవార్డు, పిఎన్ స్టేజి, టోకెన్లు తదితర వివరాలను కలెక్టర్ వివరించారు. ఇందుకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్పందిస్తూ జిల్లాలో భూమి సేకరించిన రైతులకు త్వరితగతిన చెల్లింపులు చేయాలని ఆదేశించారు. ప్రాజక్టుల భూసేకరణ, పునరావాసం, అటవీ భూముల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని, ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులైన విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని, అందువల్ల జిల్లా కలెక్టర్లు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నిర్దేశించిన సమయంలో నీటిపారుదల ప్రాజెక్టులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల భూ సేకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఆరువేల కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని ,భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు వెంటనే చెల్లింపులు చేయాలని, ప్రాజక్టులకు సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, ప్రస్తుతం జిల్లా కలెక్టర్ల పిడిఎఫ్ అకౌంట్లో ఉన్న మొత్తాన్ని లబ్ధిదారులకు చేరేలా చూడాలని, షెడ్యూల్ ప్రకారం ప్రాజెక్టుల పూర్తికి కృషి చేయాలని మంత్రి ఆదేశించారు.నీటిపారుదల శాఖ సెక్రెటరీ శ్రీధర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జిల్లా ప్రాజక్టుల చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## బిజెపి లీగల్ కన్వీనర్ గా బసవరాజ్

సంగారెడ్డి, వార్త వేదిక సూర్య ఆగస్టు 25:



బిజెపి లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ గా నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన

సీనియర్ న్యాయవాది బసవరాజ్ ను జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి నియమించారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు సూచనల మేరకు వివిధ విభాగాలకు కన్వీనర్లను నియమించారు. దీనిలో అతి ముఖ్యమైన లీగల్ సెల్ విభాగానికి సీనియర్ న్యాయవాది బసవరాజును ఎంపిక చేశారు. అందరికీ అందుబాటులో ఉంటూ, బిజెపి బలోపేతం చేయడానికి పాటుపడుతున్నందు

వల్లనే తనకు ఈ అవకాశం దక్కిందని ఈ సందర్భంగా బసవరాజు పేర్కొన్నారు. తనను ఎంపిక చేసిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టత కోసం మరింతగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## నల్గొండ జిల్లా గౌడ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 25 (వార్తా వేదిక సూర్య )



తెలంగాణ గౌడ సంఘం నల్గొండ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల జీఎల్ గార్డెన్‌లో జిల్లా గౌడ సంఘం సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షుడు శ్రీ నకరికంటి కాశయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా, రాష్ట్ర కోశాధికారి రవి గౌడ్ తో పాటు ఇతర రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ మండలాల కార్యవర్గ సభ్యులు, గౌడ సంఘం నాయకులు, సభ్యులు కలిపి సుమారు 300 మంది వరకు సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నకరికంటి కాశయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పుల్లెంల శ్రీనివాస్ గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా పొన్నం లక్ష్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్ గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. నూతన కమిటీ గౌడ సంఘం అభివృద్ధికి, గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పుల్లెంల అచ్చాలు గౌడ్ వడ్డే పల్లి గోపాల్ గౌడ్, ఆకునూరి నారాయణ గౌడ్, కొన్నె శంకర్ గౌడ్, సైదులు గౌడ్, జేరి పోతుల శంకర్ గౌడ్, ఇతగోని వేంకటేశ్వర్లు, సుర్గి యాదగిరి, కొప్పు కృష్ణ, వేముల నర్సింహ, సతయ, సైదులు, కృష్ణ, లాలయ్య, బండారి గోవర్ధన్, యరుకలి శంకర్ గౌడ్ , పలువురు గౌడ సంఘం పెద్దలు, నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





# నాగర్‌కర్నూల్

# సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయాలి

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 25 (వార్తా వేదిక సూర్య )

పెన్షన్ బకాయిలు, వేతన సవరణ సంఘం, ఆరు విడతల కరవు భత్యం, పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ తదితర సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాన్ని ఉధృతం చేయాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తెలంగాణ 2024 నల్లగొండ జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం తీర్మానించింది. నల్లగొండలోని పీఆర్‌టీయూ భవనంలో మంగళవారం జిల్లా అధ్యక్షుడు కాటబత్తుల గణేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు కోహెడ చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి బిక్షపతి, రాష్ట్ర నాయకులు తీగల శంకరయ్య, దివాకర్‌తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు, పెద్ద సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. 2024 మార్చి తర్వాత వివిధ శాఖల్లో ఉద్యోగ విరమణ పొందిన పలువురు ఈ సమావేశానికి హాజరై, తమకు రావాల్సిన పెన్షన్ బకాయిలను ప్రభుత్వం ఇప్పటివరకు పూర్తిగా ఏకమొత్తంగా చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సమావేశం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగ సంఘాలు సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న దశలవారీ ఉద్యమంలో భాగంగా ఈ నెల 27న జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్ల ఎదుట నిర్వహించే ధర్నాకు రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రభుత్వ సర్వీసులో ఉన్న ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, సీపీఎస్ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, పెండింగ్ బిల్లులను సకాలంలో చెల్లించకపోవడం,



సీపీఎస్ రద్దు, ప్రత్యేక ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, ఉద్యోగుల ఆరోగ్య కార్డులు, వేతన సవరణ సంఘం అమలు, పెండింగ్‌లో ఉన్న ఆరు విడతల కరవు భత్యం చెల్లింపు తదితర సమస్యల పరిష్కారం కోసం అన్ని ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగ సంఘాలు సంయుక్త కార్యాచరణ సమితిగా ఏర్పడి ఉద్యమానికి సిద్ధమయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వానికి ఉద్యమ కార్యాచరణపై నోటీసు అందజేశారు. ఆగస్టు 27 న కలెక్టరేట్ల ఎదుట ధర్నా, సెప్టెంబరు 1 న పెన్షన్ వ్యతిరేక దినం, సెప్టెంబరు 10 న హైదరాబాద్‌లో శాసనసభ ముట్టడి, మహాధర్నా నిర్వహించనున్నట్లు సంయుక్త కార్యాచరణ సమితి ప్రకటించింది. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసి పెన్షన్ బకాయిలు, వేతన సవరణ సంఘం, ఆరు విడతల కరవు భత్యం, సీపీఎస్ రద్దు తదితర సమస్యలను సాధించుకోవడానికి సమష్టిగా కృషి చేయాలని సమావేశం తీర్మానించింది. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిగిరి రామకృష్ణారెడ్డి, ఆర్థిక కార్యదర్శి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు మేడి లింగయ్య, సంయుక్త కార్యదర్శి పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, వ్యవస్థాపక కార్యదర్శి ముజాహిద్ అలీ ఖాన్, సహాధ్యక్షుడు సదానందం, సుదర్శన్, కిషన్ రావు, మేడిగా రఘు, తిరందాసు సత్తయ్య, బాలయ్య, హమీద్ ఖాన్, సురయ్య బిల్గిస్, సుధారాణి, రామకృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వన మహోత్సవం

నాగర్ కర్నూల్ ఆగస్టు 25 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూలు జిల్లా కోడేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము ఘనంగా వన మహోత్సవం నిర్వహించారు. ఎంపిక చేసిన మొక్కలు, నిర్ణీత స్థలాలలో కళాశాల ప్రాంగణంలో అధ్యాపకులు ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు సంయుక్తంగా మొక్కలు నాటి, వాటి పరిరక్షణ బాధ్యత విద్యార్థులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బగవేణి నర్సింహులు మాట్లాడుతూ కళాశాలలో ప్రకృతి రమణీయంగా మొక్కలు పెరిగి ఆహ్లాదకరంగా ప్రశాంతంగా వాతావరణాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అద్యాపకురాలు పద్మావతమ్మ, వెంకట్ దాస్, శ్రీధర్ బాబు, ప్రవీణ్ కుమార్, బొజ్జ్యా నాయక్, రమేష్, వెంకన్న, రఫిఖ్ పాష, నాగుల్ మీరా, రాముడు, కళాశాల జూనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ విద్యార్థులు మాసూం బాబా, యశ్వంత్, సాయికుమార్, వాసుదేవ్ పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ దరఖాస్తులకు ఈ నెల 31 చివరి గడువు

నాగర్ కర్నూల్ ఆగస్టు 25 ( వార్త వేదిక సూర్య ) :




నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో ఆసరా పెన్షన్ దరఖాస్తులకు ఈ నెల 31వ తేదీతో గడువు ముగింపు. ఒంటరి మహిళలు,వితంతువులు,దివ్యాంగులు, కల్లుగీత కార్మికులు,చేనేత కార్మికులు,ఫైలేరియా బాధితులు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి సూచన ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నప్పటికీ వివరాలు సక్రమంగా ఇవ్వని వారు కూడా సరిచేసుకుని పత్రాలు సమర్పించాలి

నాగర్‌కర్నూల్ మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు, సంబంధిత పత్రాలు సమర్పించాలని సూచన. మరియు దరఖాస్తుతో పాటు ఫోటో, ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం,ప్రభుత్వ రంగ బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ కాపీలు జత చేయాలి. అర్హులైన ఒంటరి మహిళలకు అవసరమైన ధ్రువీకరణ పత్రం మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు.

## రాజకీయ పార్టీలు వేరైనా అందరి అభివృద్ధి లక్ష్యం ఒక్కటే

### ఎంపీ డీకే అరుణ..

### డైట్ కళాశాలకు పునర్వైభవం..

### సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ఆధునికీకరణ..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 25 (వార్త వేదిక సూర్య ):



రాజకీయ పార్టీలు వేరైనా అభివృద్ధి విషయంలో అందరి లక్ష్యం ఒక్కటేనని, మహబూబ్‌నగర్ జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ డీకే అరుణ పిలుపునిచ్చారు. మెట్టుగడ్డలో నూతనంగా నిర్మించిన డైట్ కళాశాల భవనాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు.

ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ.. సుమారు 22,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన నూతన భవనంలో కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబొరేటరీ, డిజిటల్ ల్యాబ్, ఆధునిక తరగతి గదులు, సెమినార్ హాల్, అకడమిక్, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లు, లైబ్రరీ తదితర ఆధునిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. 1964లో ప్రారంభమైన డైట్ కళాశాలకు ఆధునిక సదుపాయాలు కల్పించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా పునర్వైభవం తీసుకొచ్చామని అన్నారు. నాణ్యమైన ఉపాధ్యాయులను తయారు చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. గతంలో మౌలిక వసతుల కొరతతో కళాశాల ఇబ్బందులు ఎదుర్కొందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనికి ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సమగ్ర శిక్షా అభియాన్ కింద సుమారు రూ.8.26 కోట్లతో కళాశాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రత్యేక కంప్యూటర్ ల్యాబ్‌లో సుమారు100 కంప్యూటర్లు ఏర్పాటు చేసుకునే సామర్థ్యం ఉండగా, ప్రస్తుతం 60 కంప్యూటర్లు అందుబాటులో ఉన్నాయని, మిగిలిన వాటిని త్వరలో సమకూరుస్తామని చెప్పారు. అదనపు కంప్యూటర్లు, టాయిలెట్లు, విద్యా పరికరాలు, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం స్టేట్ హోంలో వన మహోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మేరాజ్ ఉల్లాఖాన్, స్థానికులు పాల్గొన్నారు.

# పీడీఎస్‌యూ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

### కరపత్రం ఆవిష్కరించిన పీడీఎస్ యూ నల్లగొండ నగర కమిటీ

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 25 (వార్తా వేదిక సూర్య )

సెప్టెంబర్ 1, 2 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పీడీఎస్ యూ నల్లగొండ నగర కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా నల్లగొండ నగర కమిటీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాన్ని పీడీఎస్ యూ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షులు పోలె పవన్, పట్టణ కార్యదర్శి ఐ. లోకేష్ లు మాట్లాడుతూ... ఈ శిక్షణ తరగతులకు జార్జి రెడ్డి సహాచరుడు , మాజీ పీడీఎస్ యూ నాయకులు బి. ప్రదీప్, ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, ఎం. శ్రీనివాస్, అవినా, సాధినేని వెంకటేశ్వర్ రావు, జీడీ సారయ్య తదితరులు హాజరై వివిధ అంశాలపై ప్రసంగిస్తారని తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 200 మంది విద్యార్థి ప్రతినిధులు ఈ రెండు రోజుల శిక్షణ తరగతులకు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా ప్రస్తుత విద్యారంగ సమస్యలు, ప్రభుత్వ విద్య పరిరక్షణ, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యారంగంలో ప్రభుత్వ విధానాలు, విద్యార్థి ఉద్యమాల అనుభవాలు, వైజ్ఞానిక దృక్పథం, ప్రస్తుత సామాజిక-రాజకీయ



పరిస్థితులు తదితర అంశాలపై విస్తృతంగా చర్చ జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకోవాలని, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 1, 2 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే పీడీఎస్ యూ తెలంగాణ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులను విద్యార్థులు, యువత, పీడీఎస్ యూ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పీడీఎస్ యూ నల్లగొండ నగర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ నల్లగొండ నగర నాయకులు ఎం. మహేష్, జీ. ప్రవీణ్, ఆర్. వెంకటేష్, రాజు, ప్రభాస్, మోజెష్,ప్రణీత్ కుమార్, హర్ష, సురేష్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.




## సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప నాయకుడు బీపీ మండల్..

### ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి: వి. హనుమంతరావు..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 25 (వార్త వేదిక సూర్య ):

సామాజిక న్యాయం, వెనుకబడిన తరగతుల (ఓబీసీ ) అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడు బీపీ మండల్ (బింధ్యేశ్వరి ప్రసాద్ మండల్) అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు అన్నారు.

బీపీ మండల్ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పద్మావతి కాలనీ గ్రీన్‌బెల్ట్‌లోని ఆయన విగ్రహానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి వి. హనుమంతరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా వి. హనుమంతరావు మాట్లాడుతూ.. దేశంలో సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో వెనుకబడిన వర్గాల హక్కుల కోసం బీపీ మండల్ విశేషంగా కృషి చేసిన మహానేత అని కొనియాడారు. బీసీలకు సమాన అవకాశాలు, విద్య, ఉద్యోగాల్లో న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో ఆయన చేసిన పోరాటం చారిత్రాత్మకమన్నారు.

సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల స్థితిగతులను అధ్యయనం చేసి, వారి అభ్యున్నతికి అవసరమైన చర్యలను సూచించేందుకు ఏర్పాటు చేసిన మండల్ కమిషన్ దేశ సామాజిక న్యాయ చరిత్రలో కీలక మలుపుగా నిలిచిందన్నారు.

బీసీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బీపీ మండల్ చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, సమాన హక్కులు కల్పిస్తూ సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయడమే బీపీ మండల్‌కు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రీ, డీసీసీ ప్రధాన కార్యదర్శులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, రాములు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులు వెంకట నర్సయ్య, కార్పొరేటర్లు ఉమర్ కొత్వాల్, ప్రశాంత్, రమేష్ రెడ్డి, పాతూరి రమేష్, తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలి




### అంగీకరించిన అంశాలు అమలు అమలు చేయాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 25 (వార్తా వేదిక సూర్య )

ఆర్టీసీ సమ్మె విరమణ సందర్భంగ ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలను అమలు చేయాలని, సమ్మె విరమణ అనంతరం యాజమాన్యశీ అంగీకారించిన అంశాలను వెంటనే అమలు జరుపాలని ఎస్ డబ్ల్యు ఎఫ్ నల్గొండ డిపో గౌరవాధ్యక్షులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్లగొండ రీసన్ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేయడం జరిగింది ఈ దీక్షలను ప్రారంభించి అనంతరం సత్తయ్య మాట్లాడుతూ "కొండనాలక్కి మందేస్తే, ఉన్న నాలుక ఊడిందనే" సామెతలాగా వుంది నేటి ఆర్టీసి కార్మికుల పరిస్థితి అన్నారు. సంపూర్ణ ఐక్యతతో సమ్మె చేసి, 7 సం.రాల తర్వాత ప్రభుత్వ చొరవతో కార్మిక సంఘాలతో యాజమాన్యం చర్చలు నిర్వహించి, అంగీకరించిన అంశాలు కూడా అమలు చేయడంలో ఆలస్యం చేస్తు ఆటంకాలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. అంగీకరించిన అంశాలు అమలు చేయాలన్న డిమాండుతో ఎస్ డబ్ల్యు ఎఫ్ చేసిన ఆందోళన వల్ల జాబ్ సెక్యూరిటీ కమిటీని నియమించడంతో పాటు బోర్డు మీటింగ్ కూడ నిర్వహించారు. అయినా అమలు ఆలస్యం అవుతున్నది. కాబట్టి అంగీకరించిన అంశాలు, అమలు చేయాలని, కార్మిక సంఘాలతో చర్చించి పెంచిన పని భారాలను తగ్గించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఈ దీక్షలు చేపట్టామని అన్నారు.ఇడి కమిటీతో జూన్ 20న జరిగిన చర్చలలో పని భారాల తగ్గింపుపై కార్పొరేట్ స్థాయిలో చర్చించడం వల్ల ఫలితం తక్కువగా వుంటుందని, సర్వీసులు అమలు జరుగుతున్న డిపో మరియు రీజియన్ స్థాయిలో కార్మిక సంఘాలు మరియు యాజమాన్యం చర్చలు జరపాలని ఎస్ డబ్ల్యు ఎఫ్ నాయకత్వం ప్రతిపాదించగా ఇరు పక్షాలు అంగీకరించాయి. కానీ అంగీకరించిన దానికి భిన్నంగా అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. డిపోలలో డ్యూటీలను ఏకపక్షంగా అమలుకు ప్రయత్నిస్తున్నారు. 2026 కార్మిక దినోత్సవం "మేడే" నాడు డిపో మేనేజరు దగ్గర నుండి పైన ఉండే మేనేజింగ్ డైరెక్టర్ గారి వరకు యూనియన్లతో ఏ విధంగా వ్యవహరించాలి అనేది । స్వయంగా ముఖ్యమంత్రిగారే నిర్దేశించినా ఫలితం లేదని ఆరోపించారు. హైదరాబాద్ సహా మొత్తం రాష్ట్రంలోని అన్ని డ్యూటీలను శాస్త్రీయ పద్ధతిలో రూటు సర్వే చేసి రన్నింగ్ టైమ్ ఫిక్స్ చేయాలని, పనిభారం తగ్గించాలని కోరినా, అనేక డిపోలు,రీజియన్లలో అనేక సర్వీసులను ఏకపక్షంగా మారుస్తున్నారు. కార్మిక సంఘాలతో అంగీకరించి తక్షణమే డిపో, రీజియన్ స్థాయిలలో కార్మిక సంఘాలతో చర్చించాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. 80 శాతం అలవెన్సులు పెంచాలని బెడ్ విన్నర్స్ కు పర్మినెంట్ చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు

ఈ నిరాహార దీక్షలలో ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర కోశాధికారి కేఎస్ రెడ్డి, రీజియన్ సహాయ కార్యదర్శి కే శ్యాంసుందర్, డిపో అధ్యక్షులు ఎం నరసింహయ్య, మిర్యాలగూడ డిపో రాములు, నల్లగొండ డిపో మాజీ కార్యదర్శి బోడ స్వామి, సిహెచ్ రేవతి, పెరుమాళ్ళ రాములు, లక్ష్మీనారాయణ, సిఐటియు పట్టణ కన్వీనర్ ఔటర్ రవీందర్, అద్దంకి నరసింహ, గంజి రాజేష్, సుంకరబోయిన వెంకన్న, కట్ట శంకరయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షలకు రిటైర్ ఉద్యోగ సంఘాల మద్దతు

ఎస్ డబ్ల్యు ఎఫ్ ఆధ్వర్యంలో నల్లగొండ రీజియన్ కార్యాలయం ముందు చేస్తున్న దీక్షా శిబిరాన్ని ఆర్ టి సి రిటైడ్ ఉద్యోగులు సందర్శించి మద్దతు తెలిపారు. రిటైర్ ఉద్యోగు సంఘాల నేతలు ఏ యస్ నందం,సత్తార్, డి.ఎస్,చారి,రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

### బోరు మోటారు వైరు తీయబోయి ప్రమాదవశాత్తు ఘటన...

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 25 (వార్త వేదిక సూర్య):



బోరు మోటారు వైరు తీయడానికి వెళ్లిన ఓ మహిళ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటన చౌడాపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది.

నవాబుపేట ఎస్సై వి. నరేందర్ వివరాల ప్రకారం.. కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల రాములమ్మ (55) వ్యవసాయ కూలీగా పనిచేస్తోంది. మంగళవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఇంటి ఆవరణలో ఉన్న బోరు మోటారు వద్దకు వెళ్లి స్విచ్ ఆఫ్ చేయకుండానే వైరు తీయడానికి ప్రయత్నించింది. అక్కడ నీరు ఉండటంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై కిందపడిపోయింది.

అదే సమయంలో అటుగా వెళ్తున్న గ్రామస్థుడు తొంట రాజు రాములమ్మ కిందపడిపోయి ఉండటాన్ని గమనించి, విద్యుత్ వైరును తొలగించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. వెంటనే కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో ఆమెను మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ప్రమాదంపై కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. రాములమ్మ మృతిపై తమకు ఎవరిపైనా అనుమానం లేదని, ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనపై నవాబుపేట ఎస్సై వి నరేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 98
బుధవారం
26 ఆగస్టు 2026



## మహబూబ్‌నగర్

# పోలీసులు ప్రజలకు మెరుగైన సేవలందించాలి




## పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి: ఎస్పీ డి.జానకి..



మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 25 (వార్త వేదిక సూర్య ):

ప్రజలకు మెరుగైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించడంతో పాటు నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డి.జానకి అధికారులను ఆదేశించారు.

వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం భూత్పూర్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ డి.జానకి తనిఖీ చేశారు. స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి, పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి, సిబ్బంది పనితీరు, నేర నియంత్రణ చర్యలను సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడి సమస్యను పూర్తిగా విని, చట్టపరమైన పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ద్వారా పోలీస్ శాఖపై విశ్వాసాన్ని మరింత పెంచాలని తెలిపారు.

స్టేషన్ పరిధిలో నమోదవుతున్న నేరాలు, పెండింగ్ కేసులు, గ్రేవ్ కేసులు, రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, బైండోవర్ కేసులు, వారెంట్ల అమలు, బీట్ వ్యవస్థ, నేరస్థుల కదలికలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నేరస్థులపై నిరంతరం నిఘా ఉంచి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**ఎన్ ఎచ్ -44పై ప్రత్యేక నిఘా..**

భూత్పూర్ పరిధిలోని ఎన్ ఎచ్ -44 జాతీయ రహదారిపై భారీగా వాహనాల రాకపోకలు సాగుతున్నందున ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. రద్దీ సమయాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి..**

పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసుల్లో సాంకేతిక ఆధారాల సేకరణ, సాక్ష్యాల పరిరక్షణ, సాక్షుల వివరాల నమోదు వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

మహిళలు, చిన్నారులు, వృద్ధులు, బాధితులు, అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి తక్షణమే స్పందించాలని తెలిపారు. సమస్యాత్మక, రద్దీ, నేరాలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో పెట్రోలింగ్, బీట్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని, రాత్రి వేళల్లో గస్తీని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ స్టేషన్ పరిధిలోని ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి, సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం, నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేసి పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, భూత్పూర్ సీఐ రామకృష్ణ, భూత్పూర్ ఎస్ఐ నాగన్న, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



# పాలిటెక్నిక్ విద్యపై అధ్యయనానికి తెలంగాణ రక్షణ సేన కమిటీ

హైదరాబాద్, ఆగస్టు 25: ( వార్త వేదిక సూర్య )

రాష్ట్రంలో పాలిటెక్నిక్ విద్య కొనసాగింపు, దాని ఆవశ్యకత, జీవో నంబర్ 97 అమలుతో తలెత్తే పర్యవసానాలపై అధ్యయనం చేసేందుకు తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు. స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి పాలిటెక్నిక్ విద్యను చేర్చడంతో విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళన, భవిష్యత్‌లో ఎదురయ్యే సమస్యలను కమిటీ సమగ్రంగా అధ్యయనం చేయనుంది.

జీవో 97ను రద్దు చేయాలని, పాలిటెక్నిక్ విద్యను శక్తి (కార్మిక శాఖ) పరిధిలోకి చేర్చవద్దని విద్యార్థులు వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు కవిత తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ నుంచి ప్రమోటర్లు భవిష్యత్‌లో తప్పుకుంటే విద్యార్థుల పరిస్థితి ఏమిటి, పాలిటెక్నిక్ విద్యను ప్రస్తుత విధానంలో కొనసాగిస్తే కలిగే ప్రయోజనాలు, జీవో 97 అమలుతో ఏర్పడే దుష్పరిణామాలు తదితర అంశాలపై కమిటీ అధ్యయనం చేయనుంది.

పాలిటెక్నిక్ విద్యను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల విద్యార్థుల విద్య, ఉపాధి, ఉన్నత విద్య అవకాశాలపై ఎలాంటి ప్రభావం ఉంటుందనే అంశాలను కూడా పరిశీలించాలని కమిటీకి సూచించారు. విద్యారంగంపై అవగాహన ఉన్న విద్యావేత్తలు, తెలంగాణ రక్షణ సేన నాయకులతో కమిటీని ఏర్పాటు చేసినట్లు కవిత వెల్లడించారు. కమిటీ సభ్యులు పాలిటెక్నిక్ విద్యపై సమగ్రంగా అధ్యయనం చేసి వారం రోజుల్లోగా నివేదిక అందించాలని ఆమె ఆదేశించారు.

కమిటీలో దూగుంట్ల నరేశ్ ప్రజాపతి, మోరం వీరభద్రారావు, సురభి, కొంగర ధరణి రాణి, కోట్ల మహేందర్‌రెడ్డి (కనిష్క), ఊదరి చంద్రమోహన్‌గౌడ్, నడిపల్లి వెంకటేశ్వర్‌రావులను సభ్యులుగా నియమించారు.



## పచ్చని భవిష్యత్తు కోసం విస్తృతంగా మొక్కలు నాటాలి

### నవాబుపేట మండలంలో ఘనంగా వనమహోత్సవం..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 25 (వార్త వేదిక సూర్య):




పచ్చని పర్యావరణం, భవిష్యత్ తరాల ఆరోగ్యకరమైన జీవనం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అధికారులు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. వనమహోత్సవంలో భాగంగా నవాబుపేట మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ఎంపీడీఓ, జయరాం నాయక్, ఎంఈఓ నాగ్య నాయక్, ఎంపీ ఓ భద్రునాయక్, ఎం ఏ ఓ కృష్ణ కిషోర్, ఏపీవో జ్యోతి విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించారు.

నవాబుపేట జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన సామూహిక మొక్కల నాటే కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఈఓ, ఎంపీఓ, సర్పంచ్, ఏపీఓ, ఉపసర్పంచ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రైతు వేదిక, గ్రామపంచాయతీ కార్యాలయాల పరిధిలోనూ మొక్కలు నాటారు.

దయపంతులపల్లి, కారూర్, సిద్దోటం, కేశవరావుపల్లి, హాజిలాపూర్, జంగమయ్యపల్లి, గురుకుంట, దర్పల్లి, కొండాపూర్, రుద్రారం, పెద్దయెన, రాంసింగ్ తండా, బట్టోనిపల్లి తండా, కారుకొండ, లింగంపల్లి, చెన్నారెడ్డిపల్లి, అమ్మాపూర్, హన్మసానిపల్లి, కిషన్‌గూడ, వెంకటేశ్వర తండా, కొల్లూరు, ఇప్పటూరు తదితర గ్రామాల్లో వనమహోత్సవ కార్యక్రమాలు గ్రామ సర్పంచ్ గీతరాణి సుధాకర్ చారి, రంజిత్ కుమార్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు నిర్వహించారు.

నవాబుపేట, యన్మన్ గండ్ల వెంకటేశ్వర తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రవాడ్క తండాలో సర్పంచ్ జర్పుల లింబ్యా నాయక్ మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే విస్తృతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమాల్లో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, ఉపాధి కూలీలు, ఉపాధ్యాయులు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా యన్మన్ గండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిధిలోనూ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో నాటిన ప్రతి మొక్కను సంరక్షించి, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రజలు భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ రంజిత్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ హన్మతు నాయక్ అధికారులు సూచించారు.

# పల్లెల్లో రోడ్ల విస్తరణకు ప్రాధాన్యం



## హన్వాడలో బీటీ రోడ్డును ప్రారంభించిన యెన్నం, డీకే అరుణ..

## రూ.3.97 కోట్ల పీఎంజీ ఎస్ వై నిధులతో బీటీ రోడ్డు ప్రారంభం..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 25(వార్త వేదిక సూర్య ):

ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని గ్రామాలను అనుసంధానం చేస్తూ మెరుగైన రహదారులను నిర్మిస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణతో కలిసి హన్వాడ మండలంలోని హన్వాడ నుంచి గుడి మల్కాపూర్ వరకు పీఎంజీఎస్ వై నిధులు రూ.3.97 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ఎంతో కీలకమని అన్నారు. గ్రామాల మధ్య మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడం ద్వారా ప్రజల ప్రయాణ ఇబ్బందులు తొలగడంతో పాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.

హన్వాడ మండలంలోని గ్రామాలను ప్రధాన రహదారులతో అనుసంధానం చేసి రవాణా సౌకర్యాలను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రహదారుల అభివృద్ధితో విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు సహా అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.

ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, డీసీసీ ప్రధాన కార్యదర్శి బుద్దారం సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వి. మహేందర్, మండల కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్నయ్య, జి. నర్సింహులు, టంకర కృష్ణయ్య యాదవ్, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ డిమాండ్లను తక్షణమే అమలు చేయాలి



## డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి టి ఎమ్ ఆర్ పి ఎస్ నాయకుల వినతిపత్రం

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 25 (వార్త వేదిక సూర్య ):

తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( టీఎంఆర్పిఎస్ ) వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు సిరిసనోళ్ల బాలరాజ్ మాదిగ ఆదేశాల మేరకు ప్రజా సంక్షేమ డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి టి ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను తక్షణమే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

**పి ఎమ్ ఆర్ పి ఎస్ ప్రధాన డిమాండ్లు:..**

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం పథకం కింద రూ.12 లక్షలు వెంటనే అమలు చేయాలి.

ఎస్సీ రిజర్వేషన్లను 15 శాతం నుంచి 20 శాతానికి పెంచాలి.

వికలాంగులు, వృద్ధులు, వితంతువులకు హామీ ఇచ్చిన సామాజిక భద్రత పెన్షన్‌ను వెంటనే మంజూరు చేయాలి.

తెలంగాణలో విద్యా హక్కు చట్టం--2009 (ఆర్టీఈ)ను పూర్తిస్థాయిలో అమలు చేయాలి.

మాదిగ దండోరా ఉద్యమకారులకు లి250 గజాల ఇంటి స్థలంలి కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.

ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించాలి.

ఎస్సీలకు కేటాయించిన అసైన్డ్ భూములను పూర్తి పట్టా భూములుగా మార్చాలి.

చెప్పు కుట్టే, డప్పు కొట్టే కళాకారులకు నెలకు రూ.5 వేల పెన్షన్ మంజూరు చేయాలి.

ఈ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ప్రజా సంక్షేమం కోసం అత్యవసరంగా అమలు చేయాలని టి ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో టీ ఎమ్ అర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరిసనోళ్ల బాలరాజ్ మాదిగ, రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు బోయపల్లి నర్సింహులు మాదిగ, కొత్త నర్సింహులు మాదిగ, జోడు ఆంజనేయులు మాదిగ, కె. యాదగిరి, చందర్, బి.హెచ్. రమేష్ మాదిగ, హజార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి వేగంగా అడుగులు

హైదరాబాద్, ఆగస్టు 25:, ( వార్త వేదిక సూర్య )



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సొంతింటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల కలలను సాకారం చేసే లక్ష్యంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం, లబ్ధిదారుల ఎంపిక, లక్కీ డ్రా, కొత్త నియోజకవర్గాల్లో దరఖాస్తుల స్వీకరణపై మంగళవారం సచివాలయంలో హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.

తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో రూ.807.40 కోట్ల అంచనా వ్యయంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. జూన్ 20 నుంచి ఆగస్టు 15 వరకు 60,720 దరఖాస్తులు అందగా, క్షేత్రస్థాయి పరిశీలన, సమగ్ర విచారణ అనంతరం 40,900 మందిని అర్హులుగా, 19,820 మందిని అనర్హులుగా గుర్తించినట్లు చెప్పారు. అనర్హతకు గల కారణాలను దరఖాస్తుల వారీగా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. 15 నియోజకవర్గాల్లో టెండర్ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు.

అర్హులైన దరఖాస్తుదారులు, ప్రజల సమక్షంలో ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు పారదర్శకంగా లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి లక్కీ డ్రా కేంద్రానికి ప్రత్యేక పర్యవేక్షణాధికారిని నియమించినట్లు చెప్పారు. ఎంపిక కాని దరఖాస్తుదారులు చెల్లించిన రూ.10 వేల ఈఎండీ మొత్తాన్ని లబ్ధిదారుల తుది జాబితా ప్రకటించిన అనంతరం వారి బ్యాంకు ఖాతాల్లోకి తిరిగి జమ చేస్తామని స్పష్టం చేశారు.

ఈ నెల 27న రాయదుర్గం, కేపీహెచ్‌బీ కాలనీ, మైలార్‌దేవ్‌పల్లి, రెడ్‌హిల్స్ ప్రాంతాల్లో, 28న కౌకూర్, పాటిగెడ్డ, జల్‌పల్లి, కుల్సుంపురలో, 29న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కాలనీ, బోయిన్‌పల్లి, బండ్లగూడ ఎల్‌ఐజీ కాలనీ, నందిముసలిగూడలో, 30న గాజులరామారం, అంబర్‌పేట సిటీ పోలీస్ లైన్స్, గడ్డిఅన్నారం, ఆర్‌అండ్‌బీ క్వార్టర్స్, పోచారం ఎల్‌ఐజీ కాలనీల్లో లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు తెలిపారు.

మరో నాలుగు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి స్థలాలను ఎంపిక చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని హయత్‌నగర్ అమంగల్, గోషామహల్‌లో నాంపల్లి, ముషీరాబాద్‌లో జమిస్తాన్‌పూర్ ఆర్టీసీ క్వార్టర్స్, చాంద్రాయణగుట్టలో ఫలక్‌నుమా సమీపంలోని బండ్లగూడలో ఒక్కో నియోజకవర్గానికి 480 చొప్పున మొత్తం 1,920 ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతాలకు చెందిన అర్హులు సెప్టెంబర్ 3లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఇందిరమ్మ టవర్స్‌లో ఒక్కో ఇంటికి ప్రతిపాదిత ప్లాట్ విస్తీర్ణం 525 చదరపు అడుగులు ఉంటుందని మంత్రి తెలిపారు. అన్‌డివైడెడ్ షేర్ విధానంలో సుమారు 20 నుంచి 25 గజాల భూమిని లబ్ధిదారుల పేరుతో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు చెప్పారు. ప్రాంతాన్ని బట్టి ఈ భూమి విలువ రూ.60 లక్షల నుంచి రూ.కోటికి పైగా ఉండే అవకాశం ఉందన్నారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ అందించడంతో పాటు లబ్ధిదారుడి వాటా రూ.6 లక్షలు మాత్రమే ఉంటుందని, దానిని నాలుగు విడతల్లో చెల్లించే అవకాశం కల్పించామని వివరించారు.

పేద కుటుంబాలకు కేవలం అపార్ట్‌మెంట్‌లో ఇల్లు కల్పించడం కాకుండా, నగరంలో విలువైన భూమిపై శాశ్వత ఆస్తి, భద్రమైన భవిష్యత్, ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించడమే ఇందిరమ్మ టవర్స్ ప్రధాన లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


# రాజరాజేశ్వరి అమ్మవారి మణిద్వీప మహాక్షేత్రం నిర్మాణానికి సంకల్పం

**భువనగిరి టౌన్ ఆగస్ట్ 25, వార్త వేదిక సూర్య** భువనగిరి టౌన్ రాజరాజేశ్వరి అమ్మవారి మణిద్వీప మహాక్షేత్రాన్ని విశ్వవ్యాప్తం చేసే లక్ష్యంతో భాగ్యనగరంలో శ్రీ శైవ క్షేత్ర పీఠం ఆధ్వర్యంలో మహాక్షేత్ర నిర్మాణానికి సంకల్పించినట్లు శ్రీ శైవ క్షేత్ర పీఠాధిపతులు, భారత ధర్మ దేవత బిరుదాంకితులు శివ స్వామీజీ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని సోమ రాధాకృష్ణమూర్తి ఫంక్షన్ హాల్‌లో ధర్మో రక్షతి రక్షిత ట్రస్ట్ ఆధ్వర్యంలో 600 మంది మహిళలతో మహాశక్తి మణిద్వీప మహాక్షేత్ర పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివ స్వామీజీ మాట్లాడుతూ, కార్యక్రమం అనంతరం హైదరాబాద్‌లో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో మహాక్షేత్రాన్ని నిర్మించేందుకు కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. సనాతన ధర్మంలో 12 అనే సంఖ్యకు ఉన్న ప్రత్యేక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని 282 అడుగుల ఎత్తైన రాజగోపురం నిర్మాణం చేపట్టనున్నట్లు వివరించారు. అఖండ భారతావనిలో సనాతన ధర్మ జ్యోతులను వెలిగించాలనే శుభసంకల్పంతో, రాజరాజేశ్వరి అమ్మవారి దివ్య ఆజ్ఞతో ఈ మహత్తర కార్యానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మణిద్వీప మహాక్షేత్ర నిర్మాణం ఆధ్యాత్మిక, ధార్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీ శైవ క్షేత్రం విజయవాడ కేంద్రీయ కార్యనిర్వహక అధ్యక్షులు ఎల్.వి. కుమార్, నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ అయిత హేమ, శ్రీ శైవ క్షేత్ర వనిత శక్తి ఇంటర్నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ హైమ, ధర్మో రక్షతి రక్షిత తెలంగాణ రాష్ట్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి విశ్వనాథుని కోటేశ్వరరావు, కార్యక్రమ నిర్వాహకులు సోమ సరస్వతి కృష్ణమూర్తి, పాలడుగు సత్యలక్ష్మి, పబ్బ భారతి, సిహెచ్. రమాదేవి, బి. అనురాధ, బి. ఇందిరా, కాసం నాగలక్ష్మి, ఏ. హారిక, కాలేరు మాధవి, కుకుటపు చంద్రశేఖర్, మురారి శెట్టి సత్యనారాయణ,



దాచేపల్లి కృష్ణ, మంచికంటి రవి తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

# దే విత్ లైబ్రరీ విజేతలకు నగదు పురస్కారం ప్రదానం



**మోత్కూరు, ఆగస్టు 25 ( వార్త వేదిక సూర్య):** వేసవి సెలవుల్లో పాఠశాల విద్యార్థులు సెల్ ఫోన్లకు బానిసలు కాకుండా, వేసవిలో తమ విలువైన సమయాన్ని వృధా చేయకుండా గ్రంథాలయాలబాట పట్టించేందుకు వినూత్నంగా డే విత్ లైబ్రరీ' కార్యక్రమాన్ని చేపట్టిన గ్రంథాలయం చైర్మన్ కోమటి మత్స్యగిరి పనితీరు ను రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి అభినందించారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి సెలవులలో మే 11 నుండి జూన్ 11 వరకు నెలరోజుల పాటు నిర్వహించిన డే విత్ లైబ్రరీ ,పుస్తక పఠనం చేసిన 10 విద్యార్థులకు 2500.నగదు మేమేంటో లను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుడే విద్యార్థులను గ్రంథాలయాల బాట పట్టించి పుస్తక పఠనం అలవాటు చేయించడం హర్షించదగ్గ విషయమన్నారు. గ్రంథాలయంలో ఉన్న విలువైన పుస్తకాలను చదవడం ద్వారా విషయ పరిజ్ఞానంతో పాటు మానసిక వికాసం పెంపొందుతుందన్నారు. గ్రంథాలయాల ద్వారా క్రమశిక్షణతో కూడిన పుస్తక పఠనంతో విద్యార్థులు ఏకాగ్రతను పెంపొందించుకోవాలని కోరారు. డే విత్ లైబ్రరీ కార్యక్రమంలో పిల్లలకు ఇబ్బందులు కలగకుండా పుస్తక పఠనం సమయంలో స్నాక్స్ అందించడం వారిని ప్రోత్సహించడమే అన్నారు. భవిష్యత్ లో మరెన్నో కార్యక్రమాలు నిర్వహణలో తన వంతు పాత్ర ఎప్పటికీ ఉంటుందన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న వారి తల్లిదండ్రులు పల్లెర్ల సరస్వతి రంగయ్య ల జ్ఞాపకార్థం పేరిట నలుగురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు అనంతరం వైస్ చైర్మన్ వెంకన్న మాట్లాడుతూ .గ్రంథాలయానికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. గ్రంథాలయ చైర్మన్ కోమటి మత్స్య గిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సూరోజు భాస్కరాచారి, అనంతుడు ఫౌండేషన్ చైర్మన్ మోత్కూరి శ్రీనివాస్, పుట్ట దయాకర్, నాగలి సంధ్య సైదులు విద్యార్థులకు నగదు ప్రోత్సాహాలను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కురిమిళ్ల ప్రమీల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు,సీనియర్ పాత్రికేయులు ఎస్. ఎన్. చారి, గ్రంథాలయ వైస్ చైర్మన్ పోచం బిక్షపతి,డైరెక్టర్ చేకూరి బిక్షం, రేణిగుంట ప్రణతి, మహమ్మద్ రఫీ, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మర్రి ఆనందం,, లైబ్రరీ ఇంచార్జ్ చిలకమర్రి బాబుచారి, స్థానికులు బయ్యని రాజు , ఉయ్యాల అంజయ్య కొయ్యలకారి జహంగీర్,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఎమ్మెల్యేపైనే బీసీ పార్టీ అధినేత పోటీనా?

- తీన్మార్ మల్లన్న తీరు విడ్డూరంగా ఉంది
- ఆలేరులో బీసీల ఐక్యతను దెబ్బతీయొద్దు
- కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథ రాజు ధ్వజం



**మోటకొండూరు, ఆగష్టు 25(వార్త వేధిక సూర్య):–** బీసీ రాజ్యాధికార పార్టీ అధినేత తీన్మార్ మల్లన్న వ్యవహారశైలి విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథ రాజు విమర్శించారు. ఆలేరు ఎమ్మెల్యే, బీసీ నాయకుడైన బీర్ల ఐలయ్యపైనే వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని తీన్మార్ మల్లన్న ప్రకటించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఈ సందర్భంగా రఘునాథ రాజు మాట్లాడుతూ.. "బీసీల ఐక్యత, రాజ్యాధికారం గురించి వేదికలపై గొప్పగా మాట్లాడే తీన్మార్ మల్లన్న తీరు ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఆలేరు నియోజకవర్గంలో ఓసీ వర్గానికి చెందిన అభ్యర్థిపై సుమారు 50 వేల మెజారిటీతో గెలిచిన బలమైన బీసీ నాయకుడు బీర్ల ఐలయ్య. అలాంటి బీసీ నాయకుడు ప్రాతినిధ్యం వహిస్తున్న స్థానంలోనే మల్లన్న పోటీకి దిగాలని చూడటం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం," అని ఎద్దేవా చేశారు. బీసీ నాయకత్వాన్ని బలపరచాల్సిన స్థానంలో, సొంత వర్గానికి చెందిన ఎమ్మెల్యే ఉన్న చోటే పోటీకి దిగడం ద్వారా తీన్మార్ మల్లన్న బీసీల ఐక్యతను దెబ్బతీస్తున్నారని రఘునాథ రాజు ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే తన నిర్ణయాన్ని మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. ఈ పత్రిక సమావేశంలో పట్టణ అధ్యక్షులు బుగ్గ కొమరయ్య గారు జిల్లా నాయకులు భూమండల శ్రీనివాస్ గారు మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్ గారు యూత్ కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు సంగు శేఖర్ కొల్లూరి రంజిత్ బుగ్గ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**రామన్నపేట ఆగస్టు 25 (వార్తావేదిక సూర్య ):** రామన్నపేట మండలం లో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్ధిదారు లకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పదేళ్లుగా అర్హులకు రేషన్ కార్డులు మంజూరు కాలేదన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు అంది స్తున్నామని అన్నారు . పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని అన్నారు. రామన్నపేట పట్టణంలో అర్హులకు త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# భోనాల ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

- కౌన్సిలర్లు బర్రె పూజిత, జాలిగం విఘ్నేష్



**భువనగిరి,ఆగస్టు 25 (వార్తావేదిక సూర్య ):** పట్టణంలో ఆగస్ట్ 30వ తేదీ ఆదివారం నిర్వహించనున్న భోనాల ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని పురపాలక 22, 23వ వార్డు కౌన్సిలర్లు బర్రె పూజిత, జాలిగం విఘ్నేష్ కోరారు. పురపాలక మునిసిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. భోనాల ఉత్సవాల సందర్భంగా దేవాలయాల వద్ద విద్యుత్ దీపాలు, సౌండ్ సిస్టం, పారిశుద్ధ్య పనులతో పాటు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని వారు కోరారు. 22వ వార్డులోని నల్ల పోచమ్మ గుడి, ఎల్లమ్మ గుడి, మైసమ్మ గుడి, అలాగే 23వ వార్డులోని కోట మైసమ్మ గుడి, మమ్మాయమ్మ గుడి, మారెమ్మ గుడి, పోత లింగాల గుడితో పాటు ఎల్బీ నగర్‌లోని పోచమ్మ దేవాలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. భోనాల ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాల ఏర్పాటు, సౌండ్ సిస్టం తదితర సౌకర్యాలను ముందుగానే పూర్తి చేసి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు కోరారు.

# 48 గంటల నిరాహార దీక్ష కు మద్దతు



**రామన్నపేట ఆగస్టు 25 (వార్తా వేదిక సూర్య ):** హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్రహైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో 48 గంటల నిరాహార దీక్ష చేస్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచందర్ రావుకు పూర్తి మద్దతు తెలియజేయడం జరిగింది. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న విద్యార్థుల యొక్క ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారని,అందుకుగాను వారిని కలిసి మద్దతు తెలియజేస్తూ దీక్షలో పాల్గొనడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి నకిరె కంటి మొగులయ్య ,మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వనం అంజయ్య, నకిరె కంటి రవి తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో పీస్ కమిటీ సమావేశం



**వలిగొండ: ఆగస్టు 25 ( వార్తా వేదిక సూర్య ) :** ఈనెల 26న మిలాద్ ఉన్ నబీ పండుగను పురస్కరించుకొని వలిగొండ మండలంలోని హిందూ, ముస్లిం మతపెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు శాంతి కమిటీ సభ్యులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ఎం. రవి, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, రామన్నపేట హాజరై, మిలాద్ ఉన్ నబీ పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సోదరభావం, పరస్పర గౌరవం మరియు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మతపెద్దలు మరియు ప్రజలను కోరారు. పండుగ సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడకుండా, పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. అలాగే ప్రజలందరూ మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. ఈ పీస్ కమిటీ సమావేశాన్ని వలిగొండ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఏ. శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో హిందూ, ముస్లిం మతపెద్దలు మరియు సంబంధిత శాంతి కమిటీ సభ్యులు పాల్గొని, పండుగను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

# ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శిగా గణేష్ నియమాకం



**మోత్కూరు, ఆగస్టు 25 ( వార్త వేదిక సూర్య):** మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన కొంపెల్లి గణేష్ ను భారతీయ జనతా పార్టీ అనుబంధంగా ఉన్న.ఎస్సీ మోర్చా సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ పరశురాములు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఎస్సీ వర్గాల హక్కులు,సంక్షేమం, అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన బిజెపి మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పుస్తకాల పంపిణీ




**రామన్నపేట ఆగస్టు 25 (వార్తా వేదిక సూర్య) :** రామన్నపేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రభుత్వం చే ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటర్ విద్యాధికారి సురేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి, కళాశాలలను బలోపేతం చేయడం కోసం నిధులను ఇవ్వడంతో పాటు విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు ,నోటు పుస్తకాలు మరియు ఇంటర్మీడియట్ స్థాయిలో ఉచిత విద్యను అందిస్తూ న్నది అని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పించే అన్ని వసతులను వినియోగించుకొని చక్కటి అభివృద్ధి మార్గంలో ప్రయాణించాలని అన్నారు. సిగరెట్, గంజాయి,ఆల్కహాల్ వంటి దురల్వాట్ల బారిన పడకుండా చదువులో మంచిగా రానిస్తూ జీవితాలను తీర్చిదిద్దుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జగదీష్, జానయ్య,లైబ్రేరియన్ అధ్యాపకులు ప్రసన్న దేవి, పున్నారావు, మాల వెంకటరెడ్డి ,ముండడి వెంకటరెడ్డి ,కిరణ్ నిర్మల, కవిత, నరసింహారావు, రాజేశ్వరి, అశోక్ కుమార్, శ్రీకాంత్ ,నగేష్ ,అశోక్ రెడ్డి ఉపేందర్ రావు ,కరుణ, ఉమారాణి ,పరశురాం, శ్రావణ్ కుమార్ ,నాగమణి మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ పుష్పలత ,నరసయ్య , వెంకటయ్య పాల్గొన్నారు

# బిపి మండల్ ఆశయ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

బి.ఆర్.ఎస్.ఎస్.లి . రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్‌లి



**మోత్కూరు, ఆగస్టు 25 ( వార్త వేదిక సూర్య):** బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం కృషి చేసిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందెశ్వరి ప్రసాద్ మండల్ ( బిపి మండల్ ) ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం బిపి మండల్ 18వ జయంతిని పురస్కరించుకొని స్థానిక శ్రీకాంత్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్ ) మండల శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో 1979 లో బిపి మండల్ బీసీ కమీషన్ గా కొనసాగిన సమయంలో ఆయన కొనసాగిన సిఫార్సులను నేటి పాలక ప్రభుత్వాలు అమలు చేస్తే ప్రభుత్వ ప్రైవేట్ రంగాలలో కూడా రిజర్వేషన్లు పొందగలరని,రాజ్యాధికారంలో కూడా జనాభా నిష్పత్తి ప్రకారం సీట్ల పెంపు జరిగేవని పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు మండల,పట్టణ అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్,నిలిగొండ మత్స్యగిరి, మండల నాయకులు నల్ల సతీష్,వాడపల్లి నరేష్ తొంట ఉప్పలయ్య,బోడ భాస్కర్, బుంగ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణను పరిరక్షించాలి



**మోత్కూరు, ఆగస్టు 25 ( వార్త వేదిక సూర్య):** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పనక బండ సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్ కోరారు. మంగళవారం పనకబండలో స్థానికులతో కలిసి ఆమె మొక్కలను నాటారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించి ఆరోగ్యకరమైన వాతావరణ కల్పనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాదారపు మల్లేశం, గ్రామపంచాయతీ కార్యదర్శి కేతావతి అలివేలు, ఫీల్డ్ అసిస్టెంట్ రాంపాక రవి, స్థానికులు కారుపోతుల మంజుల,బత్తిని పద్మ, మహేశ్వరం మంగమ్మ, సూదగానిశోభ,బత్తిని వెంకటయ్య, సూదగాని రఘు లోతుకుంట స్వరూప తదితరులు పాల్గొన్నారు. మొక్కలు పంపిణీ..... మన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం పలుచోట్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య,వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, కౌన్సిలర్లు కురుమిళ్ళ ప్రమీల, సుల్తాన్ స్వామి,కొండ శోభ, మొగుళ్ళ అనురాధ,పన్నాల శ్రీవిద్య, బీసు శ్రీకాంత్ నల్ల మధు,కారుపోతుల వెంకన్న, మెంట రమణ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణి



**వలిగొండ: ఆగస్టు 25 ( వార్తావేదిక సూర్య ):** వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలను యాదాద్రి భువనగిరి జిల్లా నోడల్ అధికారి బి.సురేష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, గంజాయి, మద్యము, సెల్ఫోన్ బైక్ రైడింగ్, మొదలగు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా, చదువుపై శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత నోట్ బుక్స్ ను కళాశాలలోని ప్రతి విద్యార్థికి 12 ఉచిత నోటు బుక్స్ పంపిణీ చేశారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నరేందర్ రెడ్డి అధ్యాపకులు పరశురాములు, గణేష్, వెంకట చారి మురళి భిక్షం సురేష్ కృష్ణ స్వప్న, మృదుల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



**మోత్కూరు, ఆగస్టు 25 ( వార్త వేదిక సూర్య):** మున్సిపల్ పరిధిలోని కాశవాడ లో ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ మదర్ మృతి చెందారు ఆయన ఆకాల మృతి పట్ల 10 వార్డు కౌన్సిలర్ నల్ల మధు యాదవ్ సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ కాలనీ వాసులు చేతరాశి వెంకన్న,వర్రె రాములు, నల్ల మహేష్, జటంగి పరశురాములు, అశోక్, దాదే సాబ్, బడే సాబ్, మదర్, అక్బర్,మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రామాచారి




**రామన్నపేట ఆగస్టు 25 (వార్తా వేదిక సూర్య) :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ అసోసియేషన్ ఎలక్షన్స్ లో భాగంగా రామన్నపేట సర్కిల్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏ.రామాచారి ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక సీఐ యం. రవి ఎన్నికల అధికారిగా వ్యవహరించగ రామన్నపేట సర్కిల్ పరిధిలోని ఐదు మండలాల కానిస్టేబుల్స్ ఈ ఎన్నికల్లో పోటీల్లో నిలిచిన ఐదుగురు సభ్యులలో రామచారిని అత్యధిక ఓట్లు వేసి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన రామాచారినీ పోలీస్ సిబ్బంది మిత్రులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామాచారి మాట్లాడుతూ కానిస్టేబుళ్ల సంక్షేమానికి, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 98 || బుధవారం ఆగస్టు, 26, 2026



# యాదాద్రి భువనగిరి

# చౌటుప్పల్‌లో ఘనంగా వనమహోత్సవం



**చౌటుప్పల్ ఆగస్టు 25 వార్తా వేదిక సూర్య** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని13వ వార్డులో మొక్కలు నాటిన చైర్ పర్సన్ శ్రీమతి మోగదాల పావని రమేష్ గౌడ్ మరియు ప్రజాప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన లివనమహోత్సవము కార్యక్రమంలో భాగంగా మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని 13వ వార్డు, జయ భూమి వెంచర్ బాలాజీ టెంపుల్ ఎదురుగా ఉన్న 10% ల్యాండ్‌లో మున్సిపల్ అధికారులు, ప్రజాప్ర తినిధులు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. "మొక్కలు నాటుదాం – పర్యావ రణాన్ని పరిరక్షిద్దాం" అనే ప్రధాన నినాదంతో సాగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు తమవంతు కృషి చేస్తామని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మోగదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూలి , పెరిగిపోతున్న కాలుష్యాన్ని నివారించడానికి, రాబోయే తరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి చెట్లు నాటడం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. చౌటుప్పల్ పట్టణంలో 30% అడవి ప్రాంతం ఉందని



దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన పై ఉందని తెలియజేశారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు పర్యావరణ స్పృహ కలిగి ఉండాలని, నాటిన ప్రతి ఒక్క మొక్కను సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీ గోషిక వినయ్ కుమార్, మొక్కలు నాటే పనిని విద్యార్థులు అందరూ అలవాటు చేసుకోవాలని, కౌన్సిలర్లు బత్తుల వాణి విప్లవ కుమార్ మాట్లాడుతూ మొక్కలను సంరక్షించే బాధ్యత మన పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ కౌన్సిలర్లు కోసనం.రాకేష్ రెడ్డి, పోలేపల్లి లక్ష్మీ ముత్తయ్య, పాక చిరంజీవి, పిల్లల మర్రి మధుసూదన్, కో-ఆప్షన్ సభ్యులు పస్తం . గంగారాములు,నాయకులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, ఉడుగు రమేష్ గౌడ్ పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్, మేనేజర్ అంజయ్య, ఫారెస్ట్ అధికారి మెహరాజ్,శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, ఐరా పబ్లిక్ స్కూల్ వైస్ ప్రిన్సిపల్ బి. మమత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు , జయభూమి వెంచర్ కాలనీవాసులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## ఫార్మ్ పాండ్ తో.. రైతులకు మేలు

- దేవలమ్మ నాగారం గ్రామంలో ఫార్మ్ పాండ్ కు శంకుస్థాపన

- సర్పంచ్ గౌరి శ్రీనివాస్ గౌడ్



**చౌటుప్పల్, ఆగస్టు 25 వార్తా వేదిక సూర్య:** పొలాల వద్ద ఫార్మ్ పాండ్ నిర్మాణంతో.. రైతులకు మేలు జరుగుతుందని సర్పంచ్ గౌరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో ఫార్మ్ పాండ్ నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైతులు తమ పొలాల వద్ద నీటి నిల్వలను పెంచుకోవడానికి ఫార్మ్ పాండ్ ఉపయుక్తంగా ఉంటుందన్నారు. బోర్లలో భూగర్భ జలాల పెంపు సాధ్యమవుతుందన్నారు. తద్వారా నీటి కొరత లేకుండా పంటలు సమృద్ధిగా పండే అవకాశం ఉందన్నారు. రైతులు తమ పొలాల వద్ద ఫార్మ్ పాండ్ నిర్మాణం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సుర్కంటి అనూప్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి రమేష్, బొమ్మ శ్వేత, బొమ్మ అమరావతి, ఫాతిమా, దోనూరి కిరణ్ రెడ్డి, గట్టు ప్రశాంత్, పాక రాము, సుంకరి శ్రీను, దేశట్ల చైతన్య, పంచాయితీ కార్యదర్శి సుధాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి మృతి రైతాంగానికి తీరని లోటు



**మోత్కూరు, ఆగస్టు 25 ( వార్త వేదిక సూర్య):** రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి మృతి రైతాంగానికి తీరని లోటని రైతు సంఘం మండల కార్యదర్శి దాడిపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పాలడుగులో మల్లారెడ్డి ఆకాలమృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లారెడ్డి ఓ ఉన్నతమైన పోలీస్ పటేల్ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అని, ఎమర్జెన్సీ కాలం నుండి కమ్యూనిస్టు నాయకుడిగా ఎదిగి నీటిపారుదల, వ్యవసాయ రంగం సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమస్యలపై అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. గ్రామస్థాయి నుంచి జాతీయ రైతు సంఘం ఉపాధ్యక్షులుగా నేటి వరకు పనిచేసిన గొప్ప వ్యక్తి మల్లారెడ్డి అని పేర్కొన్నారు. రైతాంగం సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేసిన ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు వడ్డేపల్లి లక్ష్మణ్,దడిపల్లి నవనీత, చింతకింది సోమరాజు, మర్రిపల్లి లక్ష్మమ్మ,,వడ్డేపల్లి లక్ష్మి, గుండు కవిత, ఢిల్లీ బుచ్చమ్మ,,చింతకింది లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అపదకు కష్టం వచ్చే.. సామాన్యులకు ఇబ్బందులయ్యే..




**మోత్కూరు, ఆగస్టు 25 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు తాలుక పరిధిలోని ఆత్మకూరు (ఎం), అడ్డగూడూరు, మోత్కూరు మండలాల ప్రజలకు ఏదైనా ఆపద వస్తే టక్కున గుర్తొచ్చేది 108 అంబులెన్స్.వాహనం...మరి అంబులెన్స్ కు కష్టం వస్తే ఎవరికి చెప్పుకోవాలి అనే రీతిలో మోత్కూరు అంబులెన్స్ రిపేర్ కు వెళ్లి నేటికి నెల రోజులు దాటినప్పటికీ మరమ్మతులను నోచుకోలేక ఆయా మండలాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడి ప్రజలకు ఇబ్బందులు వస్తే 108 అంబులెన్స్ కు కాల్ చేస్తే క్షణాలలో బాధితులకు చేరుకునేది.మోత్కూరులో అంబులెన్స్ లేకపోవడం వల్ల గుండాల, ఆలేరు, భువనగిరి ప్రాంతాల నుంచి అంబులెన్స్ వచ్చేసరికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా మరమత్తులకు వెళ్లిన 108 వాహనం వెంటనే వచ్చేలా చూడాలని, మూడు, నాలుగు మండలాలకు అనుసంధానం ఉన్న మోత్కూరులో కొత్త వాహనాన్ని ఏర్పాటు చేసే విధంగా చొరవ చూపాలని అధికారులు,ప్రజాప్రతినిధులను స్థానికులు కోరుతున్నారు.

## పోరాటాల ఫలితంగా పాలసీదారులపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించింది



**చౌటుప్పల్, ఆగస్టు 25, వార్తా వేదిక సూర్య :** లైఫ్ ఇన్సూరెన్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ కొటేషన్ ఆఫ్ ఇండియా లియాఫీ చౌటుప్పల్ బ్రాంచ్ ఎడ్యుకేషన్ సెమినార్ మరియు జనరల్ బాడీ సమావేశానికి ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ శ్రీ ఎస్ బి శ్రీనివాస్ చారి మరియు జోనల్ కోశాధికారి గుడి వెంకటయ్య జోనల్ ఐటీ చైర్మన్ కొండ నరసింహ మరియు సికింద్రాబాద్ డివిజన్ కౌన్సిల్ అధ్యక్ష కార్యదర్శులు రామస్వామి, గోవింద్ రెడ్డి, కోశాధికారి భాస్కర్ సికింద్రాబాద్ డివిజన్ క్లియర్ అధ్యక్షులు వజ్రా రెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా బ్రాంచ్ అధ్యక్షులు సైదులు ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కోశాధికారి జనార్ధన్ ఈ యొక్క జనరల్ బాడీ సమావేశాన్ని ఉద్దేశించి ఆల్ ఇండియా సెక్రటరీ జనరల్ మాట్లాడుతూ మియాపూర్ పోరాట ఫలితంగా పాలసీదారులు ప్రీమియంపై జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం మినహాయించుకుంది మరియు ఏజెంట్లకు సంబంధించి గ్రాట్యుటీని 3 లక్షల నుంచి 5 లక్షల కి పెంచడం జరిగింది మరియు పాలసీదారులకు ప్రీమియంపై



వేస్తున్న జీఎస్టీ కూడా లియాఫీ పోరాట తీసివేయడం జరిగిందని ఇంకా ప్రస్తుతము ఏజెంట్ కమిషన్ పై ఐ ఆర్ డి ఏ ఏదైనా వ్యతిరేక నిర్ణయం తీసుకుంటే దానిని మేము భారతదేశం మొత్తం ఉన్న ఏజెంట్లు అందరిని ఏకం చేసి ఐఆర్డీఏ ఆఫీసును కూడా ముట్టడిస్తామని తెలపడం జరిగింది ఈ యొక్క సమావేశానికి బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు మరియు జోనల్ నాయకులు డివిజన్ నాయకులు పాల్గొన్నారు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా బుడుగ లక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా జల్ల మల్లేశం, కోశాధికారిగా గుర్రం సత్యపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రాజారాం ఏకగ్రీవంగా ఎన్నికైనారు ఈ యొక్క సమావేశానికి వివిధ బ్రాంచీల నాయకులు మరియు బ్రాంచ్ నాయకులు కొండ నరసింహ రంగశెట్టి పూర్ణచంద్రరావు భగీర పద్మా రెడ్డి సత్యనారాయణ మరియు సీనియర్ ఏజెంట్లు బడుగు సత్యనారాయణ గుండ్ల శ్రీనివాస్ రెడ్డి యాదగిరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులపై కాల్పుల ఘటనను ఖండిస్తూ యువజన కాంగ్రెస్ నిరసన



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 25, వార్త వేదిక సూర్య :** ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేపడుతున్న విద్యార్థులపై కాల్పులు జరిపిన ఘటనను ఖండిస్తూ తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంగ ప్రవీణ్ మాట్లాడుతూ.. తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై కాల్పులు జరపడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, లేదంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, ఆ హక్కును అణచివేసే చర్యలను యువజన కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారిపై కఠిన చర్యలకు పాల్పడటం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని మంగ ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎండి అవేస్ చిస్తి, మాజీ మున్సిపల్ చైర్మన్లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కానుకుంట్ల రేఖ బాబురావు, కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ కాకునూరి మహేందర్, జిల్లా నాయకులు ఎండి అతహర్, శివాలయం చైర్మన్ కొల్లూరి రాజు, యువజన కాంగ్రెస్ జిల్లా, అసెంబ్లీ, మండల నాయకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడు మేకల మహేష్ యాదవ్, రేగు రమేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు బట్టు సందీప్, గణేష్ రెడ్డి, పుట్ట శివ, పోత్నక్ సన్నీ, భూషపాక శివతేజ, బర్రె క్రాంతి, ఎండి జలీల్, అబెద్, రాంబాబు, వడిచర్ల శరత్ యాదవ్, గోదా భాను తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మిక గుర్తింపు కార్డు దొరికితే సమాచారం ఇవ్వాలి

**మోత్కూరు, ఆగస్టు 25 ( వార్త వేదిక సూర్య)** మోత్కూరు పట్టణానికి చెందిన బుర్ర కృష్ణ గా/శీ పెద్ద అయిలయ్య చెందిన తన గీత కార్మిక గుర్తింపు కార్డు ఈ నెల 14న హైదరాబాద్ నుండి మోత్కూరు కు ఆర్టీసీ బస్సు లో వస్తుండగా 0810 513 0361107 ఈ కార్డు పోయిందని బాధితుడు కృష్ణ తెలిపారు. మంగళవారం మోత్కూరు లో విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్డు లేకపోవడం వల్ల రానున్న గీత కార్మికు ఎన్నికలకు దూరం కావాల్సి వస్తుందన్నారు. ఈ గుర్తింపు కార్డు ఎవరికైనా దొరికితే తనకు 9704078 304 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.

## రాష్ట్ర కమిటీ సభ్యునిగా కొండే శ్రీశైలం



**చౌటుప్పల్ ఆగస్ట్ 25 వార్తా వేదిక సూర్య :** తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జి ఎం పి ఎస్ రాష్ట్ర 4వ మహాసభలు, 30వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో భువనగిరిజిల్లా చౌటుప్పల్ చెందిన కొండే శ్రీశైలం రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఈ నెల 22, 23, 24 తేదీల్లో చెంగిచెర్లలోని జీజీ గార్డెన్స్‌లో జరిగిన మహాసభల్లో రాష్ట్రవ్యాప్తంగా గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు, సంక్షేమం, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై చర్చించారు. అనంతరం నిర్వహించిన ఎన్నికల్లో శ్రీశైలానికి రాష్ట్ర కమిటీలో స్థానం లభించింది. తనను రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకోవడానికి సహకరించిన సంఘం నాయకులు, సభ్యులకు కొండే శ్రీశైలం కృతజ్ఞతలు తెలిపారు. గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రస్థాయిలో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## మొక్కల పెంపకంతోనే.. మానవ మనుగడ సాధ్యం

- దేవలమ్మ నాగారం గ్రామంలో వన మహోత్సవం

- సర్పంచ్ గౌరి శ్రీనివాస్ గౌడ్



**చౌటుప్పల్ ఆగస్టు 25 వార్తా వేదిక సూర్య:** మొక్కల పెంపకంతోనే.. మానవ మనుగడ సాధ్యమవుతుందని సర్పంచ్ గౌరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో మంగళవారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. తన చేతులమీదుగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి రెండు మొక్కల చొప్పున నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత సైతం తీసుకోవాలన్నారు. మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. మొక్కల పెంపకంతో అటవీ శాతం పెరిగి పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందన్నారు. ముఖ్యమైన రోజులలో భాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సుర్కంటి అనూప్ రెడ్డి,

వార్డు సభ్యులు ఊదరి రమేష్, బొమ్మ శ్వేత, బొమ్మ అమరావతి, ఫాతిమా, దోనూరి కిరణ్ రెడ్డి, గట్టు ప్రశాంత్, పాక రాము, సుంకరి శ్రీను, దేశట్ల చైతన్య, పంచాయితీ కార్యదర్శి సుధాకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**